నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

నల్లగొండ

బుధవారం | డిసెంబర్ 25, 2024 | www.navatelangana.com

ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ -పెద్దవూర



మండల కేంద్రం లో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త తగరం శ్రీనివాస్ నాగార్జున సాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి కి మంగళవారం వినతి పత్రం అందజేశారు.సామాజిక కార్యకర్త మాట్లాడుతూ మండలకేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రం గత 2 ఏళ్ల నుండి పనిచేయుట లేదని మండల పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చొరవ తీసుకొని మండలకేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రం త్వరితగతిన ఏర్పాటు చేయాలని కోరారు.

పెద్దవూరకు 108 వాహనం ఏర్పాటు

నవతెలంగాణ -పెద్దవూర



మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నూతనంగా 108 అంబులెన్స్ వాహనాన్ని ఏర్పాటు చేశారు.దీనిని మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి 108 వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల ప్రాంత ప్రజలకు నేటి నుంచి 24 గంటలు 108 సదుపాయాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ,మాజీ ప్రజా ప్రతినిధులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి

- కలెక్టర్ త్రిపాఠి

నవతెలంగాణ-దేవరకొండ



ప్రజలకు సంబంధించిన రెవెన్యూ సమస్యలను జాప్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. మంగళవారం దేవరకొండ ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీవో , కార్యాలయ సిబ్బందితో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. అంతకుముందు చందంపేట మండలం గాగిల్లాపురం గ్రామం లో ఇందిరమ్మ ఇంటింటి సర్వేను పరిశీలించారు. రెవెన్యూ సమస్యలు, ప్రజావాణి ఫిర్యాదులు , భూసేకరణకు సంబంధించిన వాటికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ఎప్పటి పనులు అప్పుడే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్ పరిధిలో ఆయా అంశాల వారిగా పెండింగ్ లో ఉన్న పనులు, వాటి పరిష్కారానికి కావలసిన సూచనలు చేశారు. వివిధ ప్రాజెక్టుల కింద భూసేకరణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే, ప్రత్యేక ఓటరు, ఓటర్ జాబితా సవరణ, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, తదితర అంశాలపై ఆమె సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఎస్. రమణారెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ- కట్టంగూర్



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యల పైన దేశ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పి మంత్రి పదవి నుంచి వైదొలగాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కట్టంగూరు మండల కేంద్రం లో జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల ప్రజలందరికీ సమన్యాయం జరగాలని సామాజిక, రాజకీయ, ఆర్థిక, సంస్కృతి రంగాలలో జాతి నిర్మాణం కోసం పాటుపడిన అంబేద్కర్ పట్ల రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన కేంద్ర మంత్రి అమిత్ షా అవహేళనగా మాట్లాడడం యావత్ దేశ ప్రజలందరినీ అవమానపరచడమేనని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించి అమిత్ షాను మంత్రి పదవి నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం ద్వారా సర్వహక్కులు కల్పించి సమానత్వం కోసం కృషిచేసిన అంబేద్కర్‌ను ప్రజలు దైవంగా భావిస్తున్నారని అన్నారు. అలాంటి మహనీయుని పట్ల అమిత్‌షా చేసిన వ్యంగ్య వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గతంలో 2017లో నిర్మాణం చేసిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించలేదన్నారు. వాటిని పంపిణీ చేయకపోవడంతో శిథిలావస్థకు చేరాయన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లు లేని పేదల ద్వారా దరఖాస్తులు స్వీకరించి పరిశీలించి అర్హుల జాబితా రూపొందించి అందులో నుండి వీడియో, కెమెరాలలో లాటరీ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేసిందన్నారు. వారికి వెంటనే స్వాధీనపరచకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. కిరాయి ఇండ్లలో నివాసముంటూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వీరికి ప్రభుత్వం వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించి స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం స్థలం ఉన్న పేదవారికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూనే గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిథిలావస్థకు చేరకుండా పేదలకు స్వాధీనపరిచి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కాపాడవలసిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, చిలుముల రామస్వామి, మురారి మోహన్, ఇటుకల సురేందర్, కట్టబకయ్య, జాలరమేష్, ఉట్కూరు యాదయ్య,కొండూరి సత్తయ్య,గుడుగుంట్ల రామకృష్ణ, గడగొజు రవీంద్రచారి,ఉట్కూరు సుజాత, చిలుకూరు సైదులు,జాల ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ- కేతపల్లి

ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం కేతేపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండలానికి సంబంధించిన 45 మందికి మంజూరైన 45,05,220 విలువ గల కల్యాణ లక్ష్మీ %ఉ% షాది ముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. సందర్భంగా ఏర్పడిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి, నకిరేకల్ మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల , తాసిల్దార్ ఎన్ మధుసూదన్ రెడ్డి ఎంపీడీవో బి శ్రీనివాసరావు నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఎస్.కె లతీఫ్ భయ ముత్తయ్య పరశు రాములు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ -నకిరేకల్



ఈనెల 28,29,30 తేదీలలో నల్గొండలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఆరవ మహాసభల పోస్టర్ ను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. అనంతరం టీఎస్‌యూటీఎఫ్ నాయకులు మహాసభలకు ఎమ్మెల్యే వీరేశం ను గౌరవ అతిథులుగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యాట మదుసుధన్ రెడ్డి, నకిరేకల్ మండల శాఖ అధ్యక్షులు టి. నర్సింహమూర్తి, ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ ,శాలిగౌరారం, కేతేపల్లి మండల శాఖ ప్రధాన కార్యదర్శులు కె.రవికుమార్, పి జయ సాగర్, సీనియర్ నాయకులు సిహెచ్.రవీందర్, ఎల్. నగేష్ , హరికృష్ణ, మిర్యాల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి బహుమతి ప్రదానం

నవ తెలంగాణ - చండూరు



జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాగృతి వినియోగదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో చండూర్ జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థులు గెలిచారు. విద్యార్థికి డీఎస్ఓ చేతుల మీదుగా బహుమతి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తిరందాసు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు గండూరి నరసింహ, ప్రధాన కార్యదర్శి తాన్డారి యాదయ్య ,సహాయ కార్యదర్శి జూలూరి వెంకటేశం ,కోశాధికారి గంజి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవ తెలంగాణ- నకిరేకల్



మున్సిపాలిటీ పరిధిలోని బాబన్ సాహెబ్ గూడెంకు చెందిన వరికుప్పల లింగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా ఆరో వార్డుకు చెందిన ఆవుదొడ్డి శ్రీను అనారోగ్యంతో మృతిచెందగా ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలన్నింటిని విడుదల చేయాలని కోరుతూ జనవరి 8న జరిగే బీసీల సమర శంఖారావం పోస్టర్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా పేద విద్యార్థులకు ఫీజు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీసీల సమర శంఖారావానికి పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, గుం డెబోయిన నాగేశ్వర్‌రావు, ఎర్రబెల్లి దుర్గయ్య, జయమ్మ, సావిత్రి, దొనేటి శేఖర్, బాలాజీ, అరవింద్, వివేకానంద, కరీం, సంజన, ప్రవంతి, వినిత, మానస, లక్ష్మీ, నాజియా, సానియా, సమీరా తదితరులు పాల్గొన్నారు.

కత్తుల ఎల్లయ్య మృతికి సంతాపం

నవతెలంగాణ -నకిరేకల్



కట్టంగూరు మండలం భాస్కర్లబావిగూడెం కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల లింగస్వామి తండ్రి కత్తుల ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం ఆ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ- మిర్యాలగూడ రూరల్

ప్రభుత్వ భూమిని ఎవరైనా ఆక్రమిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హరిబాబు అన్నారు. మంగళవారం వెంకటాద్రిపాలెం గ్రామంలో గల సర్వే నెం.14లో 1.8ఎకరం ప్రభుత్వ భూమిని గుర్తించి సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. ఎవరైనా ప్రభుత్వ భూమిని ఆక్రమించినా, బోర్డును తొలగించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



పేదల సంక్షేమమే ధ్యేయం

- ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి

నవతెలంగాణ - పెద్దవూర



పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రజా పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెలుతుందని నాగార్జున సాగర్ శాసన సభ్యులు కుందూరు జయివీర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి హాజరై 116 మంది లబ్దిదారులుకు చెక్కులు పంపిణి చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వలక్ష్యంగా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు.ముఖ్యంగా రైతులకు ఇప్పటికే రెండు లక్షల వరకు ప్రభుత్వం రుణమాఫీ చేసిందన్నారు. సంక్రాతి పండుగనుంచి రైతుభరోసా ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు.మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ చైర్మెన్ తుమ్మల పల్లి చంద్ర శేఖర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ గుంటుక వెంకట్ రెడ్డి, తహసీల్దార్ సరోజ పావని,ఆర్ఐ దండా శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు పగడాల నాగరాజు, ఉంగరాల శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ పూరే వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రేపాకుల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్‌లో లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఈ నెల 19 న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన చీఫ్ మినిస్టర్ కప్ -2024 పోటీలలో స్థానిక హౌసింగ్ బోర్డు లోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థులు జావెలిన్ త్రో పోటీలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన 8వ తరగతి చదువుతున్న కేతావత్ శ్రీధర్ జావెలిన్ త్రోలో జిల్లా ప్రథమ స్థాయి, 9వ తరగతి చదువుతున్న కుంచాల గౌతం జిల్లా రెండవ స్థానం సాధించారు. ఇరువురు ఈ నెల 30 వ తేదిన హనుమకొండలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా స్కూల్ ఆవరణలో మంగళవారం జరిగిన అభినందన కార్యక్రమంలో విజేతలను పాఠశాల ప్రిన్సిపాల్ కె. కె. జయరాజన్ అభినందిస్తూ భవిష్యత్తులో ఇంకా మంచి ఫలితాలను సాధిస్తూ, జీవితంలో పైకి రావాలని, క్రీడలను ప్రోత్సాహించారు. కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులైన నీలం రమేష్, శివ శంకర్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ టి. ఎం. సుజయ్ కుమార్, ఇతర బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి

నవతెలంగాణ-చిట్యాల



పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందజేస్తూ సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. మంగళవారం చిట్యాల పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పని తీరు, స్థితిగతులు గురించి అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులను పరిశీలించి మాట్లాడుతూ కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సీసీటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. హైవే వెంట ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలన్నారు. జిల్లాలో దొంగతనాలు జరగకుండా పగలు,రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,అక్రమ ఇసుక పీడీఎస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని అన్నారు. ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు. ఆయన వెంట నల్లగొండ డీఎస్పీ శివ రాం రెడ్డి,చిట్యాల సి.ఐ నాగరాజు, ట్రాఫిక్ సీఐ రాజు, చిట్యాల ఎస్ఐ ధర్మా , పోలీసుసిబ్బంది ఉన్నారు.

రైతాంగం పట్ల కేంద్రం విధానాలు మార్చుకోవాలి

- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ -మునుగోడు



రైతాంగం పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను మార్చుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర వ్యవసాయ మార్కెటింగ్ ప్రతులను దహనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చిన మోడీ ప్రభుత్వంరైతుల పోరాటంలోవెనక్కి తగ్గిన.. చాప కింద నీరులా మళ్లీ అమలు చేయడానికి పూనుకుందన్నారు.రైతులకు నష్టం చేసేచట్టాలనుకేంద్ర ప్రభుత్వం తీసుకురావడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రం చేసిన విధానాన్ని రాష్ట్రాలు అమలు చేస్తే పంటలు, సాగు విస్తీర్ణం తగ్గుతుందని, ఆత్మహత్యలు పెరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంఘాల నేతలకు రాతపూర్వకంగా హామీ ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చక పోగా, ఓ రైతు నాయకుడు 28 రోజులుగా నిరాహార దీక్ష చేస్తుంటే పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నోయిడాలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపైఅక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారని, మోడీ ప్రభుత్వం రైతులపై పెట్టిన కేసులు అన్నిటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా నాయకులు సాగర్ల మల్లేష్ , యాసరాణి శ్రీను , వరికుప్పల ముత్యాలు , వేముల లింగస్వామి , శివర్ల వీరమల్లు , కొంక రాజయ్య , పగిళ్ల మధు , కట్ట లింగస్వామి , పగిళ్ల యాదయ్య , సిహెచ్ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

మూల్యాంకనం శిక్షణ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ , భారతీయ భాషా సంస్థ, జాతీయ పరీక్ష కేంద్రం, మైసూర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో తెలుగులో పరీక్ష మూల్యాంకనం,ప్రశ్నాంశ రచన పద్ధతి పై జనవరి 6 నుంచి 11వరకు నిర్వహించే శిక్షణా కార్యక్రమ పోస్టర్ ను ఎంజీయూ ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ , రిజిస్టర్ ఆచార్య అల్వాల రవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆచార్య అల్తాఫ్ ఉషన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని తెలుగు అధ్యాపకులకు ఈ కార్యక్రమం సువర్ణ అవకాశంగా అభివర్ణించారు. ప్రశ్నాంశరచనపై శిక్షణ శిబిరం వల్ల అధ్యాపకుల్లోని మూల్యాంకనం నైపుణ్యాలు వృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ ఆచార్య అల్వాల రవి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ ప్రియ తెలుగు అధ్యాపకులు డాక్టర్ మ్యాతరి ఆనంద్ డాక్టర్ మద్దిరాల సత్యనారాయణ రెడ్డి అనిత కుమారి పాల్గొన్నారు.

ఉన్నత విద్యపై మక్కువ, ఆవిష్కరణలకు డిగ్రీ విద్య పునాది కావాలి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆడిట్ సెల్ ఆధ్వర్యంలో ఎంజీయూ పరిధిలోని డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్లతో డిగ్రీ విద్య స్థితిగతులు సవాళ్లపై మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ పూర్తి పరిపక్వతతో డిగ్రీలోకి అడుగిడే విద్యార్థులకు ఉన్నత విద్య పట్ల మక్కువ, నూతన ఆవిష్కరణల పై అవగాహన ఉచ్చుకతకు పునాది కావాలన్నారు. ఈ కార్యక్రమంలో, రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ఓఎస్డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఆడిట్ సెల్ డైరెక్టర్ డా ప్రశాంతి, రామ్ చందర్, సరిత, అరుణప్రియ సుధారాణి వివిధ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ లు, అధికారులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల బస్సుజాతాను జయప్రదం చేయాలి

నవతెలంగాణ -చిట్యాల



ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం జరిగే ఆశా బస్సుజాతా నేడు నల్లగొండకు వస్తున్న సందర్భంగా ఆశా కార్యకర్తలందరూ పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూజిల్లా కమిటీ సభ్యులు జట్ట నగేష్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశలతో కలిసి వాల్ పోస్టర్స్ ,కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశాలకు రూ. 18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు జయమ్మ, పోష బోయిన సైదమ్మ, మెండే సునీత, రేణుక ,కవిత, విజయ, రజిత ,పుష్ప, నీరజ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ -నాగార్జునసాగర్

సాగర్‌లోని సెయింట్ జోసెఫ్ పాఠశాల లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా పేదలకు దుప్పట్లు, పండ్లు ,కకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ లలిత, సిస్టర్ మథీన, సిస్టర్ క్లార, సిస్టర్ ప్రియ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట
2
బుధవారం | డిసెంబర్ 25, 2024 | www.navatelangana.com

జిల్లా ప్రజలకు మంత్రి ఉత్తమ్ క్రిస్మస్ శుభాకాంక్షలు



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజల జీవితాల్లో సంతోషాన్ని నింపాలని, ప్రతి ఇంట ఆనందపు కాంతులు వెదజల్లాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్రిస్మస్ సందర్భంగా జిల్లా ప్రజలకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు జన్మించిన ఈ పవిత్ర దినం ప్రతి జీవితానికి కావాలి పర్వదినం అని తెలిపారు. ప్రపంచ శాంతి కోసం మనమందరం కలిసి ఉండాలని మంత్రి ఆకాక్షించారు. జిల్లా ప్రజలకు దేవుడి దయ వల్ల దీర్ఘాయువు కలగాలని, మరింత కాలం సుఖ సంతోషాలతో జీవించాలని మంత్రి పేర్కొన్నారు.

పుల్లయ్య మరణం బాధాకరం

- సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్



నవతెలంగాణ-కోదాడ టౌన్

ఏబీఎన్ సీనియర్ రిపోర్టర్ పిడమర్తి గాంధీ తండ్రి పుల్లయ్య అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు. కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో పుల్లయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ కుటుంబాన్ని పరామర్శించి అధైర్యపరవద్దని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు,గౌరవ అధ్యక్షులు పూర్ణ చంద్రరావు, గంధం రాము, వాసు,పడిశాలనాగరాజు, తోళ్ల గురునాథం, ఎస్కే సుభాని పాల్గొన్నారు.

ఆకతాయిలను అరికట్టలేరా..?



- అర్ధరాత్రి హడలెత్తిస్తున్న అల్లరి మూకలు
- బస్తీలో కనిపించని పోలీస్ గస్తీ
- గుంపులు గుంపులుగా ఏర్పడి వాహనదారులపై దాడులు
- విష సంస్కృతికి తెర.. రోడ్లపైనే బర్త్‌డే పార్టీలు
- కర్రలు, రాడ్లతో తిరుగుతూ బెదిరించి డబ్బులు వసూళ్లు
- చీకటి పడిందంటే బయటకి వెళ్లలేని పరిస్థితి

నవతెలంగాణ-కోదాడటౌన్

ప్రశాంతంగా ఉన్న కోదాడలో అర్ధరాత్రి అల్లరి మూకలు చేస్తున్న వికృత చేష్టలతో ప్రజలు హడలెత్తిపోతున్నారు. సాయంత్రం వరకు ప్రశాంతంగా ఉంటున్న కోదాడ పట్టణం రాత్రి 11 గంటల తర్వాత భయానకంగా మారుతోంది. 20 నుండి 25 సంవత్సరాలలోపు యువకులు భారీ సంఖ్యలో గుంపులు గుంపులుగా రహదారులపై నిలబడి ఇష్టమొచ్చినట్లుగా ప్రవర్తిస్తున్నారు. తాగిన మత్తులో వాహనదారులు పాదాచారులపై దురుసుగా ప్రవర్తిస్తూ.. కర్రలు, రాడ్లను పట్టుకొని తిరుగుతూ గంజాయి సైతం సేవిస్తూ వాహనదారులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని పట్టణ ప్రజలు తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా కోదాడలో కొత్త సంస్కృతికి శ్రీకారం చుట్టారు.



బంధువుల మధ్య చుట్టాల మధ్య చేసుకోవలసిన బర్త్‌డే పార్టీలను నడిరోడ్లపై బండ్లు ఆపి కేకులకు కట్ చేస్తూ ఇష్టం వచ్చినట్లుగా కేకలు వేస్తూ, వాహనాల సైలెన్సర్లు పీకి భయంకరమైన శబ్దాలు చేస్తూ, మద్యం సేవిస్తూ సీసాలు రహదారుల పైన పగలగొడుతున్నారు. పోలీసులు మాత్రం తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని, రాత్రి సమయంలో పెట్రోలింగ్ కూడా చేయటం లేదని ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి.

హద్దు దాటుతున్న ఆకతాయిల ఆగడాలు..

పట్టణంలోని రామాలయం గుడి దగ్గర మద్యం మత్తులో ముగ్గురు యువకులు ఘర్షణ పడుతున్న సందర్భంలో రూరల్ ఏఎస్ఐ వద్దని వారించిన క్రమంలో మత్తులో ఉన్న యువకులు ఆ ఏఎస్ఐ పైనే దాడి చేశారు. పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారిద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యువకులు మత్తులో ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. గత వినాయకచవితి రోజు కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు పెట్రోల్ బంక్ వద్ద ఉన్న అపార్టుమెంట్ వాసులు రాత్రి సమయంలో టిఫిన్ చెద్దామని దుర్గాపురం వై జంక్షన్ సమీపంలో ఉన్న ఓ హోటల్‌కు వెళ్లారు. అక్కడ వారు టిఫిన్ చేస్తుండగా మందుబాబులు వారిపై దాడి చేసి గాయపర్చారు.

మరికొన్ని ఘటనలు.. పది రోజుల క్రితం మత్తులో ఉన్న ఓ యువకుడు బుల్లెట్ సైలెన్సర్ తీసి వేగంగా రోడ్డుపై వెళ్లడంతో ఆ శబ్దానికి భయపడిన ఓ మహిళ స్కూటీపై నుంచి కింద పడి తీవ్ర గాయాలపాలైంది. నాలుగు నెలల క్రితం నైట్ డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో ఓ డబ్బా కొట్టువద్ద కూర్చున్నారు. సిగరేట్లకోసం వచ్చిన ఇద్దరు యువకులు డబ్బాకొట్టు నిర్వాహకుడితో గొడవకు దిగారు. వారించ బోయిన కానిస్టేబుల్ను తీవ్రంగా కొట్టి అక్కడి నుంచి పరారయ్యారు. ఐదు నెలల క్రితం హైదరాబాద్ నుంచి సఫారీ వాహనంలో వచ్చిన కొందరు వ్యాపారులు కోదాడకు చెందిన ఓ వ్యాపారి డబ్బులు ఇవ్వాలని నడి రోడ్డుపై ప్రజలంతా చూస్తుండగా కర్రలు, రాడ్లతో దాడి చేసి వెళ్లిపోయారు. భయ భ్రాంతులకు గురైన స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణ సిబ్బంది చిట్యాల వద్ద ఛేజ్‌చేసి కోదాడకు పట్టుకొచ్చారు. అధికారులు సింపుల్గా వారికి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపించి వేశారు.

గుప్పుమంటున్న గంజాయి !

గతంతో పోలిస్తే గంజాయిని పూర్తిస్థాయిలో అరికట్టామని పోలీసులు ప్రకటించుకుంటున్నప్పటికీ వాస్తవికతంగా కోదాడ పట్టణంలో గంజాయి ఇంకా అరుదుగా దొరుకుతూనే ఉంది. గంజాయి సేవించి అల్లరి మూకలు తమ ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తిస్తున్నారు. పట్టణంలోని కల్లుగడ్డ బజార్, సాలార్జంగ్ పేట, కట్ట బజార్ యువకులు నిత్యం గంజాయి సేవిస్తున్నట్లు స్థానికులు తెలుపుతున్నారు. అర్ధరాత్రి వరకు పట్టణాన్ని భయానక స్థితిలోకి తీసుకువెళ్తున్నారు.

ఆకతాయిలకు అడ్డాగా పాన్ షాపులు, దాబాలు

ఆకతాయిలకు అడ్డాగా పాన్ షాపులు, హోటల్లు, దాబాలు మారాయి. దుర్గాపురం ఎక్స్ రోడ్ వద్ద అర్ధరాత్రి సమయంలో కూడా టీ స్టాల్ హోటల్ తెరుస్తున్నారు. దీంతో అక్కడికి చేరుకుంటున్న యువకులు సిగరెట్లు అంబర్ విమల్ వంటివి విరివిగా దొరుకుతుండడంతో గంజాయితోపాటు వాటిని సేవిస్తూ తాగిన మత్తులో తాము ఏ విధంగా ప్రవర్తిస్తున్నావో అర్థం కాని స్థితిలో ఉంటున్నారు. దాబాలలో సైతం మందు తాగుతున్న పోలీసులు మాత్రం పట్టించుకోవటం లేదని ఆరోపణలు ఉన్నాయి. కొన్ని పాన్ షాపులు అర్ధరాత్రి మూడు గంటల వరకు తెరిచే ఉంటున్న అధికారులు మాత్రం అవేం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న పాన్ షాప్ నిత్యం తెరిచే ఉంటుందని స్థానికులు ఆరోపిస్తున్నారు..

బస్తీలో పోలీసుల గస్తీ ఏది..?

పట్టణంలో అర్ధరాత్రి సమయాలలో పోలీసుల గస్తీ లేదని, పెట్రోలింగ్ కూడా నిర్వహించడం లేదని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గతంతో పోలిస్తే పట్టణంలో పోలీసుల సంఖ్య విపరీతంగా పెరిగింది. పట్టణ జనాభా పెరుగుదలతో పాటే పోలీసులను సైతం భారీ సంఖ్యలోని ఏర్పాటు చేసింది. గతంలో కోదాడ పట్టణంలో ఒక టౌన్ స్టేషన్, ఒక ఎస్ఐ మాత్రమే ఉండేవారు. ప్రస్తుతం కోదాడ పట్టణంలో ఉన్న స్టేషన్లో ఒక సీఐ, ఇద్దరు ఎస్ఐలు, డీఎస్పీ కార్యాలయం, రూరల్ సీఐల కార్యాలయం, రూరల్ పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఉన్నాయి. అయినప్పటికీ యువకుల ఆగడాలను అడ్డుకట్ట వేయడంలో విఫలమవుతున్నారు. పోలీసులు సరిగా తమ విధులు నిర్వహిస్తే ఇటువంటి అల్లరి ముకల ఆగడాలు కొనసాగవని, పట్టణ ప్రజలకు పూర్తిస్థాయిలో ధైర్యం వస్తుందని, ఆ దిశగా పోలీసులు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజల కోరుతున్నారు.

పోలీసులు కఠినంగా వ్యవహరించాలి: ఆలోచన ఫౌండేషన్ చైర్మెన్ నాగరాజు



కోదాడ పట్టణంలో యువత బాగా చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారు. 18 నుంచి 25 ఏండ్ల యువకులు గంజాయికి అలవాటు పడి అనేక ఘర్షణలు పడుతున్నారు. వీరిని కట్టడి చేయవలసిన పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్న మాట వాస్తవం. పోలీసులు వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తే తప్ప వారిలో మార్పు రాదు.

మహిళలు బయటకు వెళ్లాలంటే భయమేస్తుంది: బీఆర్ఎస్ మహిళా నాయకురాలు పిట్టల భాగ్యమ్మ



కోదాడలో మద్యం మత్తులో యువకులు బైకులు చాలా స్పీడుగా తోలుతున్నారు. మహిళలు ఒంటరిగా బయటికి వెళ్లాలంటే చాలా భయమేస్తుంది. గంజాయి మత్తులో యువకులు, విద్యార్థులు చాలామంది నేరాలకు పాల్పడుతున్నారు. వారిని పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించి కఠినంగా శిక్షించాలి.

పెద్దగట్టు జాతర ప్రాంగణాన్ని పరిశీలించిన ఎస్పీ



నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద జాతరైన దురాజుపల్లి పెద్దగట్టు జాతర బందోబస్తుపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. జాతర జరిగే పరిసరాలను, దేవాలయ ప్రదేశాన్ని, రోడ్డు మార్గాలను, భక్తులు వేచి ఉండే స్థలాలు వాహనాల పార్కింగ్ ప్రవేశాల స్థితిగతులను మంగళవారం పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లి జాతరను ప్రశాంతంగా నిర్వహిస్తామని, పెద్దగట్టు జాతర యొక్క పోలీసు బందోబస్తు కావాల్సిన ఏర్పాట్లను పరిశీలించాలని స్థానిక పోలీస్ అధికారులకు, స్పెషల్ బ్రాంచ్ పోలీసులను ఆదేశించారు. జాతీయ రహదారి వెంట వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఇతర శాఖల అధికారులతో కలిసి సమన్వయంగా పని చేయాలని తెలిపారు. జాతర ప్రాంగణంలో కావాల్సిన రక్షణ ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళిక రూపొందించుకోవాలని ఇతర శాఖలతో సమన్వయంతో ముందుకెళ్లాలని సిబ్బందికి సూచించారు. బందోబస్తు ప్రణాళిక పై స్పెషల్ బ్రాంచ్ దృష్టి పెట్టి పని చేయాలని అన్నారు. అనంతరం దైవ దర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రవి, సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, ఎస్సై మహేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ నాఫెడ్, మార్క్ఫెడ్ వారి ఆధ్వర్యంలో పిఏసిఎస్ సూర్యాపేట సంఘం ద్వారా కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వహకులు తెలిపారు. మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. రైతులు తేమ 12శాతం, ఇతర పదార్థములు 2 శాతం, దెబ్బ తగిలిన గింజలు 3 శాతం, రంగు పోయినవి కొద్దిగా దెబ్బతిన్న గింజలు 4శాతం, పక్వం కాని ముడుచుకొనే పాము గింజలు 3శాతం, పురుగు సట్టిన గింజలు1శాతం, ఇతర పంట గింజలు 3శాతం నాణ్యత ప్రమాణాలు కలిగి ఉండాలని వివరించారు. రైతులు తమ సరుకులను నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉండేలా చూసుకోవాలని కోరారు. సరుకును అమ్మడానికి తెచ్చే ముందు తాలు గింజలు,కల్తీ గింజలు పొట్టు ఇతర పదార్థాలు లేకుండా శుభ్రపరిస్తే సరుకు నాణ్యత పెరిగి ఆశించిన ధర రావడానికి అవకాశం ఉంటుందన్నారు.కావలసిన ధ్రువీకరణ పత్రాలు పట్టా పాస్ బుక్ జిరాక్స్, బ్యాంకు ఖాతా జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఏఈవో ధ్రువీకరణ పత్రముతో కందులను కేంద్రమునకు తీసుకొని రావలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ అధికారులు ఖాసీం, మార్క్ఫెడ్ వీరాస్వామి, దేవేందర్, సంఘ సీఈఓ జె.శ్యామ్ సుందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటేష్, నాగరాజు పాల్గొన్నారు.

పున్నమ్మ మృతి పార్టీకి తీరని లోటు

నవ తెలంగాణ-గరిడేపల్లి



సీపీఐ(ఎం) నాయకురాలు పున్నమ్మ మృతి పార్టీకి తీరని లోటు అని ఆ పార్టీ మండల కార్యదర్శి యస్కె యాకూబ్, సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తాళ్ల మల్కాపురం గ్రామనికి చెందిన పార్టీ నాయకులురాలు రాతికింది పున్నమ్మ అనారోగ్యంతో మృతి చెండటంతో ఆమె మృత దేహాన్ని సందర్శించి అనంతరం మాట్లాడుతూ పున్నమ్మ కుటుంబం ఆది నుండి ఎర్రజెండా బావలకు అంకితమై తనతో పాటు తన కుటుంబాన్ని కూడా ఎర్రజెండా మార్గాన నడిపిన వ్యక్తి తిరుపమ్మ అని అన్నారు. వారి మరణం మల్కాపురం ఉద్యమానికి తీరనిలోటని యాకూబ్ అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆమె మృత దేహానికి పూల మాలలు వేసి నివాళలు అర్పించారు. ఈ కార్యక్రమంలో బొల్లెపల్లి శ్రీనివాస్, ఏమాగాణి వెంకటేశ్వర్లు, వట్టికూటి అంజయ్య, మచ్చ గురవయ్య, కొణతం వీరయ్య, వెంకటేశ్వర్లు, మురళి వారి కుమారులు రాతికింది వరప్రసాద్, గురు ప్రసాద్, పోలేపల్లి వెంకన్న పాల్గొన్నారు.

అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

నవ తెలంగాణ-సూర్యాపేట



అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెరుకు కిరణకుమార్ డిమాండ్ చేశారు. అమిత్‌షా వ్యాఖ్యలను నిరసిస్తూ బీఎస్పీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రైతుబజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. గతంలో అంబేద్కర్ ను అవమానించిన కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా భూస్థాపితం చేసిన చరిత్ర బిఎస్పీ పార్టీకి ఉందన్నారు. భవిష్యత్తులో బీజేపికి కూడా ఇది గతి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి స్టాలిన్, బాలరాజు, మహిళ కన్వీనర్ భవాని, ప్రధాన కార్యదర్శి రాంబాబు, లక్ష్మణ్, బంటి సైదులు, బాబురావు, సురేష్బాబు, రాజేష్, లక్ష్మణ్, బన్ని, తిరుపతమ్మ, శివ, నరేష్, మహేష్, యాదగిరి, నాగరాజు పాల్గొన్నారు.



నకిలీ వస్తువులపై అవగాహన కల్పించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు

నవతెలంగాణసూర్యాపేట కలెక్టరేట్

నకిలీ వస్తువులపై, యాప్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల అధికారి డి.రాజేశ్వర్‌తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు జాతీయ వినియోగ దారుల దినోత్సవంను డిజిటల్ వినియోగం మరియు వర్చువల్ విచారణ ద్వారా వినియోగదారుల న్యాయం అనే థీమ్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి వస్తువు ఆన్ లైన్ ద్వారా నే కొనుగోలు చేస్తున్నామని ఎది నకిలీ వస్తువో గుర్తించటం చాలా కష్టం కాబట్టి ప్రభుత్వ అనుమతులు ఉన్న యాప్స్ ను, వెబ్ సైట్ల ద్వారా మాత్రమే మొబైల్ లో ఉపయోగించాలని తెలిపారు. ఏమైనా నకిలీ వస్తువులు గుర్తిస్తే నల్గొండ లో గల వినియోగదారుల ఫోరం నందు పిర్యాదు చేయాలని అక్కడ వినియోగదారులకి ఉచితంగా సేవలు అందించి వినియోగదారులకు సత్వర న్యాయం అందుతుందని అన్నారు. ఆన్ లైన్ లో సైబర్ మోసాల ద్వారా డబ్బులు కోల్పోతే గంట లోపల దగ్గరగల పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షులు డి ప్రేమ్ సాగర్, అసిస్టెంట్ డిఎస్ఓ శ్రీనివాసరెడ్డి, రేషన్ డీలర్లు, వినియోగదారులు పాల్గొన్నారు.

శాంతి, సామరస్యాలకు ప్రతీక క్రిస్మస్

- ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

క్రీస్తు జననంను శాంతి, సామరస్యాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని మాజీ మంత్రి, శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా అయన ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో క్రీస్తు బోధనలు మానవాళికి ఆచరనీయమని, ఏసు ప్రభువు జీవనం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. అయన బోధనల ద్వారా మానవాళి సన్మార్గం వైపు నడవాలన్నారు. నిస్సహాయులపై కరుణ, సాటివారిపై ప్రేమ, క్షమా, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ ఆ కరుణామయుని ఆశీస్సులు, దీవెనలు ప్రజలకు ఉండాలని కోరుతూ ప్రశాంతవతావరణంలో పండుగ వేడుకలు జరుపుకోవాలన్నారు.

జయ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణంలోని జయ పాఠశాలలో విద్యార్థులు సెమి క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు మేరిమాత, దేవదూతలు, గొర్రెల కాపరులు, శాంతాక్లాజ్ తాతయ్య వేషధారణలతో అలరించారు. యేసు ప్రభువు పుట్టుకను తెలిపే నాటకాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు



నవతెలంగాణ-కోదాడరూరల్

పేద ప్రజల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా భారతరత్న గ్రహీత, భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలని వారన్నారు. అంబేద్కర్ ప్రపంచ దేశాలు గౌరవించదగ్గ నాయకుడు అని, ఏ వ్యక్తి అయినా తన కోసం తన కుటుంబ కోసం మాత్రమే ఏదైనా చేస్తాడు కానీ అంబేద్కర్ తన కోసం తన పిల్లల కోసం కాకుండా దేశ ప్రజల అందరి భవిష్యత్తు కోసం తన ప్రాణాన్ని కూడా త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. గొప్ప రాజ్యాంగాన్ని మన దేశానికి అందించిన మహా మేధావి అలాంటి వ్యక్తిని కేంద్రమంత్రి అమిత్ షా తన స్వార్థ రాజకీయాల కోసం అనడం ఏంటని గాటుగా విమర్శించారు. తన సొంత రాష్ట్ర గుజరాత్ నుంచి 2010 సంవత్సరంలో రెండు సంవత్సరాలు బహిష్కరణ చేయబడిన వ్యక్తి అమిత్ షా అన్నారు. తక్షణమే అమిత్ షా పార్లమెంటులో గల అంబేద్కర్ విగ్రహం పాదాలకు నమస్కారం చేసి క్షమాపణలు కోరి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, ప్రజాసంఘాల నాయకులు ఏసోబు, ఏడుకొండలు, వెంకన్న, ఉపేందర్, వీరబాబు, షర్ఫుందర్ రెడ్డి, సత్తిరెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శంగా నిలిచిన సీఐ

- ప్రమాదంగా మారిన మంటలను స్వయంగా ఆర్పిన సీఐ

నవతెలంగాణ-గరిడేపల్లి



రోడ్డు పక్కన గుర్తుతెలియని వ్యక్తి మంట పెట్టడంతో.. అది కాస్త పెద్దదిగా మారింది. పక్కనే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఉంది. ఇంకా కొంచె మంటలు ఎగిసి పడితే తీవ్ర ప్రమాదం జరిగేది. ఆ సమయంలో హుజుర్ నగర్ సీఐ చరమందరాజు అటుగా వెళ్తూ.. ప్రమాదాన్ని గుర్తించి వెంటనే తన వాహనాన్ని ఆపి అక్కడే ఉన్న చెట్ల కొమ్మలతో స్వయంగా మంటలను ఆర్పివేశారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. సామాజిక బాధ్యత ఆ అధికారిని ఆదర్శంగా నిలిపింది. ఇదంతా మండల కేంద్రమైన గరిడేపల్లి శివారులో ఎంపిడివో కార్యాలయం సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. పక్కనే 11 కేవీ విద్యుత్‌లైన్లు ఉండటం, దీంతో పాటు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఉంది. ప్రమాదాన్ని గమనించిన సీఐ చాకచక్యంగా మంటలు ఆర్పివేయడం పట్ల అక్కడే ఉన్న కొంతమంది సిఐ స్పందించిన తీరును అభినందించారు. ఈ సందర్భంగా సిఐ చరమందరాజు మాట్లాడుతు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల చుట్టు మంటలు పెడితే చర్యలు తీసుకుంటామన్నారు. తెలియక చేసే చిన్న పొరపాటు పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని దీంతో ప్రజలకు నష్టం జరుగుతుందని తెలిపారు.

నత్త నడకన గణపవరం రోడ్డు నిర్మాణ పనులు

- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రం నుంచి గణపవ రం వరకు ఆర్ అండ్ బి రోడ్డు పనులు నత్తనడకన నడుస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. నెలల తరబడి రోడ్డు నిర్మాణ పనులు కొనసాగటంతో వివిధ గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు 10 గ్రామాలకు ప్రధాన రహదారిగా వుంది. రోడ్డు పనులు చకచకా పూర్తి కాకపోవటంతో ఆయా గ్రామాల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ వానాకాలంలో రోడ్డుమీద ప్రయా ణం చేయలేక నరక యాతన ప డ్డామని ప్రజలు ఆరోపించారు. యంత్రాలతో రోడ్డు విస్తరణ పనులు చేపట్టి టిప్పర్ల తో మట్టి పోశా రు.వర్షాలకు పోసిన మట్టి వలన రోడ్డు మొత్తం బురద మయంగా మారింది. స్కూల్ బస్సులు కూడా వెళ్లలేని పరిస్థితి దాపురించింది. ఇక ద్విచక్ర వాహనదారుల ఇబ్బందులు అంతాఇంత కావు. ఆ సమయంలో కొంత మంది ప్రయాణాలను కూడా వాయిదా వేసుకున్న సందర్భాలు కూడా వున్నాయి. వర్షాలు తగ్గి బురద బాధలు పోయాయని ఊపిరి పీల్చుకున్న ప్రజలకు నిజంగానే ఊపిరాడని పరిస్థితి ఎదురౌతుంది. ప్రస్తుతం రోడ్డు మీద భయంకరంగా దుమ్ము లేవటంతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. దుమ్ము కారణంగా గత రెండు



నెలలుగా రోడ్డు ప్రయాణం చేయాలంటెనే ప్రజలు జంకుతు న్నారు.దుమ్ము లేవకుండా ట్యాం కర్ల ద్వారా నీటిని చల్లించాలని ప్రజలు అధికారులకు పిర్యాదు కూడా చేశారు.అప్పుడప్పుడు రో డ్డుపై నీటిని చల్లుతున్నా దుమ్ము అదుపులోకి రాక పోవటంతో ప్రజ లు అవస్థలు పడుతున్నారు.మం డల కేంద్రంలో సిసి రోడ్డు నిర్మా ణం చేసేందుకు గత నెల చివరి వారంలో పనులు ప్రారంభించారు .ముందుగా రోడ్డు మీద కంకర తో మెటల్ వేశారు. దీంతో రోడ్డుపై న కంకర రాళు ్ర తేలాయి.బాటసా రులు రోడ్డు మీద నడవాలంటేనే భయపడుతున్నారు.కాళ్లలో రాళ్ళుపడి అదుపు తప్పి స్కూల్ పిల్లలు వృద్దులు రోడ్డు మీద పడి పోతున్నారు.మెటల్ రోడ్డు వేసి నె ల రోజులు కావస్తున్నా సీసీ రోడ్డు పనులు చేపట్టక పోవటం ఏమిట ని పలువురు ప్రశ్నిస్తున్నారు.సు మారు నాలుగు కిలో మీటర్ల రోడ్డు పనులను నెలల తరబడి చేయ టం ఏమిటని పలు గ్రామాల ప్రజ లు మండి పడుతున్నారు. త్వరితగతిన రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజల ఇబ్బందులు తొలగిం చాలని పలువురు కోరుతున్నారు.

తొందరలో పనులు పూర్తి చేస్తాం: ఆర్ అండ్ బీ ఏఈ సత్యనారాయణ

మునగాల నుంచి గణపవరం వరకు రోడ్డు నిర్మాణ పనులను త్వరలోనే పూర్తి చేస్తామని ఆర్ అండ్ బీ ఏఈ సత్యనారాయణ తెలిపారు. రోడ్డు పరిశీలన కోసం సిఇ రావాల్సివుందని తెలిపారు. ఆయన పరిశీలన అనంతరం రోడ్డు పనులను వేగవంతం చేస్తామని చెప్పారు. వచ్చే ఏడాది జనవరి నెల చివరి వారం వరకు పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సిఇ రాకలో ఆల స్యం జరిగిన కారణంగానే పను ల్లో కొంత జాప్యం జరుగుతోందని ఆయన వివరణ ఇచ్చారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
బుధవారం | డిసెంబర్ 25, 2024 | www.navatelangana.com

మానవత్వమే మార్గం.. సేవే లక్ష్యం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

మానవత్వమే మార్గం... సేవే లక్ష్యమని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ఆర్థిక చేయూత అందిస్తానని మాజీ వార్డుసభ్యులు కళ్లెం విజయ జహంగీర్‌గౌడ్ అన్నారు. మంగళవారం, యాదగిరిగుట్ట మండలం మసాయిపేటకు చెందిన వాకిటి పరమేష్ మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని జహంగీర్‌గౌడ్ పరా మర్శించి, ప్రగాఢ సానుభూతి ప్రకటించి తన సొంత నిధుల నుండి వారి కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నసీరుద్దీన్, గ్రామశాఖ అధ్యక్షులు సత్య ప్రకాష్, యాకూబ్, వాకిటిపాండు, ఉస్మాన్, ఎండి జహంగీర్, వాకిటి లక్ష్మి నారాయణ, వాకిటిరాజు, వాకిటి వెంకటేష్, దొంతి నాగరాజు, బైండ్ల కిషన్, సుంచు ఈదయ్య, నల్లవెల్లి సతీష్, రాములు పాల్గొన్నారు.



ప్రజలకు సేవ చేయడమే మహాభాగ్యం

- ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ప్రజలకు సేవ చేయడమే మహాభాగ్యం, తోడుగా ఉండి ఆర్థిక చేయూత అందిస్తానని మాజీ సర్పంచ్ బుడిగె గౌతమి నర్సింగరావు అన్నారు. యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట మంగళవారం, వాకిటి పరమేష్ గుండెపోటుతో మరణించారు.ఆయన మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కటకం కృష్ణమూర్తి, గుణగంటి బాబురావు, బండ భాస్కర్, సోప్పరి మధు, బండ బాలసిద్ధులు, సోప్పరి మహేందర్, గుణగంటి సైదులు, సింగం విజయ్, మైలారం మధు, సాగర్ల కనకయ్య, తోటకూరి కరుణాకర్ పాల్గొన్నారు.



కబడ్డీ మహిళల జట్టు విజయ పరంపర

నవతెలంగాణ-ఆలేరుటౌన్


ఈనెల 22 నుండి 25 వరకు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అభిమ్వేటలో జరుగుతున్న బాలికల జూనియర్ పోటీలలో భాగంగా రెండో రోజు మంగళవారం జరిగిన గ్రూప్ డిసైడ్ పోటీలలో భాగంగా యాదాద్రి భువనగిరి జట్టు (28) కొత్తగూడెం (24)జిల్లా పై విజయం సాధించి ప్రీ క్వాటర్ చేరుకున్నది.జిల్లా జట్టు క్రీడాకారులకు, కోచ్ సాత్విక మేనేజర్ వరలక్ష్మి లని, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు గొంగిడి మహేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి పూల నాగయ్య, ఉపాధ్యక్షులు మహేందర్‌గౌడ్, కోశాధికారి గంధమాలకుమార్, సహాయ కార్యదర్శులు చిందం విజయకుమార్, పూలచంద్రకుమార్, యాత సందీప్, నల్లగొండ కోచ్‌లను అభినందించారు.

నేటికీ కార్మిక శాఖమంత్రిని నియమించకపోవడం శోచనీయం

- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగే సోములు

నవతెలంగాణ-రామన్నపేట

కొత్త ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న నేటికీ కార్మిక శాఖ మంత్రిని నియమించకపోవడం శోచనీయమని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగే సోములు అన్నారు. మంగళవారం మండలంలోని కక్కిరేణి, ఎన్నారం గ్రామంలో ఉన్న భవన నిర్మాణ, ఎలక్ట్రికల్, ప్లంబర్, పెయింటర్, సెంట్రింగ్ మేస్త్రి, కార్పెంటర్ తదితర రంగాలలో ఉన్న కార్మికు లందరికీ భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడి పది సంవత్సరాలు అవుతున్న కార్మిక శాఖలో ఖాళీగా ఉన్న ఏసీఎల్, డీసీఎల్ పోస్టులను భర్తీ చేయకపోవడం బాధాకరమన్నారు. ఖాళీగా ఉండడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.కార్మికులకు వివిధ రకాల సంక్షేమపథకాలు (వివిధ క్లైములు) అందించడంలో జాప్యం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాపాలన సంవత్సరం పూర్తయితున్న కార్మికశాఖలో కార్మికశాఖ మంత్రి లేకపోవడంతో కార్మికులకు సంక్షేమఫలాలు అందలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణకార్మిక సంఘం మండల అధ్యక్షులు వంగాల మారయ్య, నాయకులు బడే సత్తయ్య, కోట వేంకన్న, తెడ్ల మధు, బోడ శంకరయ్య, బాసాని సత్తయ్య, నరసింహ, సింగారం కృష్ణ, కన్నెబోయిన యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పెంచిన కూలి రేట్ల జీవో విడుదల చేయకుంటే సమ్మె

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సివిల్ సప్లయి కార్పొరేషన్ లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు పెంచిన కూలి రేట్లు జీవోను ఈనెల 31వ తేదీ వరకు విడుదల చేయని యెడల తేదీ ఒకటి జనవరి 2025 నుండి హమాలీ ఎగుమతి దిగుమతి నిలుపుదల చేసి నిరవధిక సమ్మె నిర్వహిస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ తెలిపారు.మంగళవారం సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో పెంచిన కూలి రేట్లు జీఓను వెంటనే విడుదల చేయాలని సివిల్ సప్లయి డి.ఎం ఎస్. జగదీశ్ కుమార్‌కు సమ్మె నోటీస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య, కార్యదర్శి గౌరవంతుల శ్రీనివాస్, కృష్ణ, రాములు, శ్రీను పాల్గొన్నారు.

కురుమ సంఘం మండలకమిటీ సమావేశం

నవతెలంగాణ-రాజపేట

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహ ఏర్పాటు కోసం మంగళవారం మండలకేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో కురుమసంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు వస్పరి సుధాకర్ మాట్లాడుతూ ఈనెల 27న రాజపేటలో నిర్వహించే కురుమ సంఘం సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రెండు దశాబ్దాలుగా బడుగు వర్గాల హక్కుల కోసం రాజీలేని పోరాటాలు కొనసాగిస్తున్న బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ జాతీయ అవార్డు అందుకున్న నేపథ్యంలో వారిని మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘం నాయకులు మీస బాలమల్లయ్య, జర్నలిస్టు చీర మహిపాల్, పుప్పాల నర్సయ్య, రేగు సిద్దులు, మర్ల నాగరాజు, గవ్వల సిద్దేశ్వర్, చిన్నం బాలరాజు, బాల్ద శ్రీకాంత్, చేట్యారి కుమార్, ఎమ్మ శ్రీను, ఎమ్మ భాస్కర్ కాకళ్ల ఉపేందర్, మాపుభాస్కర్, కాకళ్ళ శ్రీకాంత్, వస్పరి సిద్దులు పాల్గొన్నారు.

కోతుల బెడద నుంచి రక్షించాలని వినతి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

కోతుల బెడద నుండి ప్రజలను రక్షించాలని కోరుతూ సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ ఎం.కృష్ణకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో కోతుల బెడద తీవ్రంగా ఉన్నదన్నారు. కోతులు గ్రామాల్లో పెంకుటిళ్లను పూర్తిగా ధ్వంసం చేస్తున్నా యన్నారు.వర్షం పడిన సమయంలో వర్షపు నీడెంత ఇంట్లోకి ప్రవేశించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇంట్లో ఉన్న వస్తువులను చిందరవందర చేస్తూ ఇంట్లో చిన్నపిల్లలు ఉంటే భయభ్రాంతులకు గురిచేస్తున్నా యన్నారు.చాలా రోజులుగా ఇలా జరుగుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుంటోజు శ్రీనివాసచారి, మండలకార్యదర్శి దోడ యాదిరెడ్డి,సీనియర్ నాయకులు తుమ్మల నర్సిరెడ్డి,మండలకార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల నరసింహ, ఐతరాజుగాలయ్యపిట్ట రాములు,మండల కమిటీ సభ్యులు కర్తలభిక్షం, చాడ నర్సింహ, బొమ్మగానిశంకరయ్య,చిలువేరు గాలయ్య, బొడ్డుపల్లి లాలయ తదితరులు ఉన్నారు.



భవానీయూత్‌కు స్థలం కేటాయించాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని భవానీ యూత్‌కు 200 గజాలస్థలాన్ని కేటాయించాలని కోరుతూ సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్, ఆ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ కేంద్రంలో 15 సంవత్సరాలుగా భవానీ యూత్ ఆధ్వర్యంలో ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. పట్టణ ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేశామన్నారు. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసే విధంగా కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు ఎమ్‌డి.బాబాషరీఫ్, సందగల్ల విజయ, కామిశెట్టి శైలజ, కొయ్యడ సైదులుగౌడ్, బండమీది మల్లేశం, పోలోజు శ్రీధర్‌బాబు, కాసర్ల మంజుల, పోలోజు వనజ, అంతటి విజయలక్ష్మీ, బత్తుల రాజ్యలక్ష్మీ, యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు వరగంటి రాజేందర్‌గౌడ్, కన్వీనర్ బొబ్బిళ్ల సుభాష్ కుమార్, అధ్యక్షులు వరగంటి మహేందర్‌గౌడ్, ఉపాధ్యక్షులు మారు పాక శ్రీశైలం పాల్గొన్నారు.



దేశ ప్రజలకు కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలుబట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరి

దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆపార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాను మంత్రి పదవి నుండి తొలగించాలని నల్లజెండాలతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ దేశ అణగారిన ప్రజల వెలుగుజ్యోతి మహనీయులు అంబేద్కరన్నారు.. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బందెల ఎల్లయ్య, వనం రాజు, కల్లూరి నాగమణి, పట్టణ కమిటీ సభ్యులు దిడ్డికాడి మైసయ్య, వల్దాస్ అంజయ్య, బర్ల వెంకటేష్, చింతల శివ, మాటూరి కవిత, బండారి బాలమణి, పాల్గొన్నారు.



భువనగిరిలో...

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై హోం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వినాయకచౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ బీఆర్ అంబేద్కర్ దేశప్రజలకు కనిపించే దేవుడన్నారు. ప్రజాస్వామ్య భారతదేశంలో బాబాసాహెబ్ అంబేద్కర్ కచ్చితంగా భగవంతుడేనన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంటులో అంబేద్కర్‌ను అవమానించిన కేంద్రమంత్రి అమీషాని భర్తరఫ్ చేయాలన్నారు.కలెక్టర్ హనుమంతరావు ద్వారా నేరుగా రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తామన్నారు.భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో టీ పీసీసీ సభ్యులు తంగళ్ళపల్లిరవికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ అవేస్ చిస్తి, కె.సోమయ్య, అతహర్, బర్రె జహంగీర్, నర్సింహ, బీసుకుంట్ల సత్యనారాయణ, నీలం పద్మ పాల్గొన్నారు.

అణగారిన వర్గాల దేవుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్

రామన్నపేట: ఎస్సీ, ఎస్టీ, బీసీ, అణగారిన వర్గాల, వెలివేయబడ్డ, నిరాధారణకు గురైన, వెనకబడిన వర్గాల ఆశాజ్యోతి, దేవుడు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అని యువజన కాంగ్రెస్ మండలఅధ్యక్షులు బట్టే సంతోష్ కుమార్



రామన్నపేటలో...

అన్నారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, సుభాష్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏఐసీసీ పిలుపుమేరకు కేంద్రహోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు.. ఈ కార్యక్రమంలో నకిరేకల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పున్నా అమరేందర్, యువజన కాంగ్రెస్ మండలఉపాధ్యక్షులు కల్లూరిశివ, రాహుల్ కందగట్ల, కాంగ్రెస్ పట్టణఅధ్యక్షులు మహమ్మద్ జమీరుద్దీన్, గొలుసుల ప్రసాద్, కోట సుధాకర్, గురుకుశివ, మేడి శంకరయ్య, బొడ్డు శంకరయ్య, బొడ్డుపల్లిలింగయ్య, బషీర్ దౌల, నోముల చిరంజీవి, మహమ్మద్‌అజార్, మోటేమహేష్, లవణంసాయి, సబ్బురాజు, మహమ్మద్ కరీం, రిజ్వాన్, విక్కీసాయి, కేస సందీప్, సుర్వి నవీన్, సుర్వి మత్స్యగిరి, మేడి అంజి, రాపోలు అమర్, లెంకల ఉమేష్, లెంకల కోటి, లెంకల దినేష్, అంబాల మహేష్, సలీం తదితరులు పాల్గొన్నారు.



ఆలేరులో..

అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై కేంద్రమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మండలంలోని దుబ్బాక గ్రామంలో నల్లజెండాలతో సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి గుండాల ప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు గట్టుగోపాల్, వేములమల్లేశం, కంబాలపల్లి శ్రీశైలం, గట్టుమహేష్, కంబాలపల్లి మత్స్యగిరి, గాదెరాజకుమార్, గట్టు జ్యోతిబసు, కంబాలపల్లి మత్స్యగిరి, కొమ్ముజనాగరాజు, పుట్టల ఉదయ్‌కుమార్, కక్కిరేణిసాయికుమార్ పాల్గొన్నారు.

మోత్కూర్: మోత్కూర్ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లుచౌదరి, కాంగ్రెస్ జిల్లానాయకులు గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందులసురేష్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ, డైరెక్టర్ తలపెల్లిస్వామి ,పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అన్నెపు



సంస్థాన్‌నారాయణపురంలో..

నర్సింహ,గుండు శ్రీను, పల్లపు సమ్మయ్య, కోమటిజనార్దన్, మెంట నర్సింహ, కూరెళ్ల శ్రీరాములు, బాలెంల మధు, బందెల రవి,మెంట నగష్,ఎండి ఖాజా, నోముల రమేష్, జంగా నాగయ్య, పురుగుల యాదయ్య, అన్నెపునర్సింహ, శ్రీకాంత్‌రెడ్డి,పవన్, సూరారం నవీన్, పావిరాల రాంబాబు, సంతోష్,ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిలో...



మోత్కూరులో...

సంస్థాన్‌నారాయణపురం : రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్‌పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండలకేంద్రంలో అమిత్‌షా దిష్టిబొమ్మ ను దహనం చేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. శ్రీనివాసచారి మాట్లాడుతూ అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలన్నారు. క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి,సీనియర్ నాయకులు తుమ్మలనర్సిరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయలనర్సింహ, పిట్ట రాములు, ఐతరాజు గాలయ్య,మండల కమిటీ సభ్యులు కర్తల భిక్షం,చాడ స్వామి, బొమ్మగోని శంకరయ్య, చిలువేరు గాలయ్య, బొడ్డుపల్లి లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ, మండల కేంద్రంలో మంగళవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు జెండాలు చేతబూని నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఇలా కార్యదర్శిలు ఎం బిక్షపతి ,ఆర్ జనార్దన్, ప్రజా సంఘాల నాయకులు ఎం సోమయ్య, ఇ సహదేవ్, పి సుదర్శన్, ఎం బాల మల్లేష్, పి.రాఘవరెడ్డి, శ్రీకాంత్, కొమరయ్య, సత్యనారాయణ, గోపాల్ రెడ్డి, పి రామదాస్, శంకర్, సత్యనారాయణ, అంజయ్య, మార్కండేయ, నరసింహారెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, యాదగిరి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిపై అసత్య ప్రచారం చేయొద్దు

నవతెలంగాణ-భువనగిరి

మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిపై వ్యక్తిగత అసత్య ప్రచారాన్ని బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. మంగళవారం స్థానిక రహదారిబంగ్లాలో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు ఏవీ.కిరణ్ కుమార్ మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి భువనగిరి నియోజకవర్గాన్ని పదేండ్లపాటు మచ్చ లేకుండా ఎంతో అభివృద్ధిపథంలోకి తీసుకుపోయారని కొనియాడారు. ఎక్కడ ఒక గజం జాగకాని కబ్జా చేసినట్టు నిరూపించి వార్త ప్రసారం చేయాలన్నారు. కానీ ఎలాంటి వాస్తవాలు లేని విషయాన్ని వాస్తవంగా చిత్రీకరించి చూపించడం కనబడడం లేదన్నారు.మొన్న జరిగిన లగచర్ల రైతులకు సంఘీభావంగా భువనగిరి పట్టణంలో జరిగిన వినతి పత్రం కార్యక్రమానికి, రైతులకు రైతుబంధు ఇవ్వాలని మీడియా సమావేశం ఏర్పాటు చేయడం, భువనగిరి పట్టణంలో దీక్షా దివాస్ లో పాల్గొన్నారు. రాష్ట్రస్థాయిలో రెసిడెన్షియల్ హాస్టల్లో కలుషిత ఆహారం తిని విద్యార్థులు అనారోగ్య బారిన పడుతున్న దానిని దృష్టిలో పెట్టుకొని భువనగిరి పట్టణంలోని రెసిడెన్షియల్ హాస్టల్‌ను సందర్శించడం జరిగిందన్నారు. ఇందిరా పార్క్ లో జరిగిన ట్రిబుల్‌ఆర్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన ధర్నాలో రైతులకు మద్దతుగా ఇలా అనేక కార్యక్రమంలో పాల్గొంటున్నప్పటికీ కనబడటం లేదన్నారు.మాజీ ఎమ్మెల్యే మీద కావాలని బిగ్ టీవీ వారు అసత్యపు ప్రచారాన్ని చేయడం సరైన పద్ధతి కాదన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బీరు మల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ అబ్బగాని వెంకట్, మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజాఅజీముద్దీన్, దిడ్డికాడి భగత్, నాయకులు బబ్లు, ఇస్మాయిల్, శివకుమార్, సుభాష్, నిలీష్ పాల్గొన్నారు.



వ్యవసాయ సహకార సంఘంలో నూతన సభ్యత్వ నమోదు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట (ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం (పీఏసీఎస్) లో నూతన సభ్యత్వాల నమోదు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు.ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పీఎసిఎస్ కార్యాలయంలో ఉద్యోగి సాలయ్యకు వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత 5సంవత్సరాలుగా నూతన సభ్యుల నమోదు కార్యక్రమం జరగకపోవడంతో మండలంలో గ్రామాల్లో అనేక మంది రైతులు సభ్యులు కాకుండా ఉన్నారని, పాలకవర్గం కాల పరిమితి ముగియక ముందే పాలకవర్గ తీర్మాణం చేసి నూతన సభ్యత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇతర మండలాల్లో ఇప్పటికే సభ్యత్వ నమోదు అవుతుందని రామన్నపేట మండలంలో నిర్వహించకపోవడం ఏంటని ప్రశ్నించారు. సభ్యత్వం లేకపోవడంతో చాలామంది సబ్సిడీలు కోల్పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యుడు నాగటి ఉపేందర్, గొరిగెసోములు రషీద్, నాయకులు కొమ్ము అంజయ్య, గుండాల భిక్షం, అప్పం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



విష్ణును సన్మానించిన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

మండలకేంద్రంలోని పీఎస్.గార్డెన్‌లో మండల కేంద్రానికి చెందిన పద్మశాలి కుటుంబానికి చెందిన, వ్యాపారవేత తౌర్ర విష్ణుకు మంగళవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో శాలువా, మెమొంటోలతో విష్ణును ఘనంగా ఉపాధ్యాయులు సన్మానించారు.ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించుటకు, ప్రభుత్వ పాఠశాలల కాపాడుకొనుటకు యూటీఎఫ్ ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.మండల మహాసభలకు సంఘం భవనానికి తనవంతు ఆర్థిక సాయం అందిస్తానని,మున్ముందు కూడా సంఘానికి సహాయ సహకారాలు అందించడంలో ముందుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎల్లయ్య, రవి ,సీనియర్ నాయకులు డి.వెంకన్న, కట్ట రమేష్, టి.ఉప్పలయ్య, కరుణాకర్, అశోక్, సోమయ్య పాల్గొన్నారు.



పట్టణంలో డీలక్స్ బస్సులను ఆపాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో డీలక్స్ బస్సులను ఆపాలని కోరుతూ మంగళవారం అఖిల పక్ష నాయకులు ఎండి.సలీం ఆధ్వర్యంలో వరంగల్ డిప్యూటీ రీజినల్ కార్యాలయంలో మేనేజర్ భానుప్రకాష్‌కు వినతిపత్రం అందజేశారు. అలేరు నియోజకవర్గ కేంద్రమని, ఉదయం, సాయంత్రం వేళలో ఉండే రద్దీ దృష్ట్యా డీలక్స్ బస్సులను ఆపాలన్నారు. డిప్యూటీ రీజినల్ మేనేజర్ భానుప్రకాష్ మాట్లాడుతూ ఆలేరులో శబరిమల యాత్రికుల కోసం బస్ ఏర్పాటు చేస్తామని, ఈ అవకాశం అయ్యప్ప స్వాములు, భక్తులు సద్వినియోగం చేయించుకోవాలని చెప్పారు.డిప్యూటీ రీజినల్ మేనేజర్ భానుప్రకాష్ అడిగిన వెంటనే స్పందించి డీలక్స్ బస్సును ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.సంబంధిత ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్లకు ఆలేరులో బస్సులను ఆపాలని కోరుతూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా అఖిలపక్షనాయకులకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.వినతిపత్రం అందజేసిన వారిలో సబ్బన్ సుభాష్, పాశికంటి శ్రీనివాస్, చిమ్మిఆనంద్, దయ్యాల సిద్దులు, జూకంటి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



27న హైదరాబాదులో అశోక హబ్ ప్రారంభం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

నెల 27 న శుక్రవారం హైదరాబాదులో అశోక గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఎంటర్ప్రెన్యూర్ షిప్ జరుగుతుందని కళాశాల డైరెక్టర్ లక్ష్మణ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ పరిశ్రమల, వాణిజ్యం,సమాచార సాంకేతిక ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయేస్ రంజన్‌కుమార్,డైరెక్టర్ రమాదేవి, మహిళా ఎంటర్ప్రెన్యూర్ వినుత నాగ రాళ్లపల్లి హాజరవుతున్నారని తెలిపారు.ఈ హబ్‌కు వివిధ కంపెనీలకు సంబంధించిన యజమాన్యాలు హాజరవుతున్నారని తెలిపారు.విద్యార్థులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

అయ్యప్ప పడిపూజ మహోత్సవం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని వెల్లంకి గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి ఆధ్వర్యలో ఆయన స్వగృహంలో మంగళవారం అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన అయ్యప్ప మాలాదారులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప శరణు ఘోష నిర్వహించారు. అయ్య ప్పలకు ఎడ్ల మహేందర్ రెడ్డి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఎన్‌వీడీ, ఎడ్ల కృష్ణారెడ్డి, భక్తులు ఎడ్ల సుదర్శన్‌రెడ్డి, అయ్యప్ప భక్తులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



మానవత్వం చాటుకున్న బొడిగె సాయిబాబా కీర్తి దంపతులు

నవతెలంగాణ-మోటకొండూరు

మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొడిగె సాయిబాబా కీర్తి దంపతులు భువనగిరిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం దర్శనానికి మంగళవారం వెళ్లారు. అక్కడ వారికి ఒక బంగారు ఉంగరం దొరికింది. వెంటనే 100 నెంబర్‌కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. వారు అక్కడకు చేరుకుని ఉంగరం పోగొట్టుకున్న భక్తురాలని పోలీస్‌స్టేషన్‌కు పిలిచి సాయిబాబా దంపతుల చేతుల మీదుగా ఆమెకు అందజేశారు. నిజాయితీ నిచాటుకున్న ఈ దంపతులను పోలీసులు అభినందించారు.

వీఆర్వోలు, వీఆర్ఏలను తిరిగి రెవెన్యూలోకి తీసుకోవడం పట్ల హర్షం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

వీఆర్వోలను వీఆర్ఏలను తిరిగి రెవిన్యూలోకి తీసుకోవడం హర్షణీయమని వీఆర్వోల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు టి శ్రీశైలం , గుర్రాల బాలకృష్ణ మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. పూర్వ వీఆర్వోలను గ్రామస్థాయి అధికారులుగా నియమిస్తామని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దబ్బేటకృష్ణ, కే.శ్రీనితవాస్,మద్ది వెంకటనరసింహారెడ్డి,అజ్మత్ పాషా, కృష్ణ, శంకర్, ఇస్తారి,నరసింహ,పద్మ, ఝాన్సీ, కవిత,మహేశ్వరి,యాదగిరి, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కట్ట నరసింహారెడ్డి 36వ వర్ధంతిసభ కరపత్రం విడుదల

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ కార్యదర్శి మారుజోడు సిద్దేశ్వర్ ఆధ్వర్యంలో కట్ట నర్సింహారెడ్డి వర్ధంతిసభను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రం విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో టంగుటూరు మాజీ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, కొత్తపేటవీరమల్లు, కల్లెపు శంకర్,ఎలగందుల సిద్దులు, నల్లా నర్సింహారావు, కల్లెపు సురేష్, మరుజోడుకుమార్, కూకట్ల భిక్షపతి, చీర భిక్షపతి, భూపల్లె ఉప్పలయ్య భూపాల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించుకోవాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

స్థానికసంస్థల ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆ పార్టీ మండల ప్రధానకార్యదర్శి వర్కాల వెంకటేశంగౌడ్, మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్యగౌడ్ తెలిపారు. మంగళవారం మండలపరిధిలోని చిన్నకొండూరు గ్రామంలో ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికసంస్థల ఎన్నికల్లో సర్పంచులు, వార్డుసభ్యులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలుగా టీడీపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు.ఆ పార్టీ సభ్యత్వ కార్డులను కార్యకర్తలకు పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలుయాదవ్, గ్రామశాఖ అధ్యక్షులు తీగుళ్ల అయిలయ్య, నాయకులు బండ్ల సత్తయ్య పెంటయ్య, తీగుళ్ల చంద్రయ్య, పాపగల్ల బుచ్చయ్య, ఈసం యాదయ్య, గణేశ్, సాయి పాల్గొన్నారు.



ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● ఏసీపీ మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ పట్టణం టీఎస్ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ షీటీం ఆధ్వర్యంలో చౌటుప్పల్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ పటోళ్ల మధుసూదన్‌రెడ్డి అవగాహన కలిగించారు.మంగళవారం చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో ప్రజలపై జరుగుతున్న నేరాలపై ఏసీపీ మధుసూదన్‌రెడ్డి సైబర్ నేరాలు,దొంగతనాలు, ఆడవాళ్ళపై జరుగుతున్న అఘాయిత్యాలపై స్వయంగా ప్రజలతో మమేకమై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అభద్రతాభావంతో కాకుండా దొంగల నుండి, సైబర్ నేరగాళ్ల నుంచి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కే.మన్మధకుమార్, షీటీం డివిజన్ ఇన్‌చార్జి రవీందర్‌రెడ్డి, సబ్‌ఇన్‌స్పెక్టర్ యాదవరెడ్డి పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో ఓపెన్‌ఫోరం

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

మండలంలో జరిగిన ఉపాధిపనులపై మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాల ఆవరణలో మంగళవారం ఓపెన్ ఫోరం (ప్రజా వేదిక) నిర్వహించారు. 2023-24 సంవత్సరంలో మండలంలో రూ.3.56 కోట్ల నిధులతో పనులు జరిగాయన్నారు. గ్రామాల్లో నిర్వహించిన సామాజిక తనిఖీలు రూ.1.40లక్షలకు సంబంధించిన పనులకొలతలలో తేడాలు ఉన్నట్లు తనిఖీ బృందం గుర్తించారు. తిరిగి వాటి వివరాలను వెంటనే అందజేయాలని జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి జి.సురేష్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాములునాయక్ జిల్లా అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి మందడి ఉపేందర్‌రెడ్డి జిల్లా అసిస్టెంట్ మేనేజర్ ఆదిత్య, ఎంపీఓ లోకేశ్వర్‌రెడ్డి సామాజిక తనిఖీ బృందం ఎస్ఆర్‌పీ గంగరాజు,ఏపీఓ రమేష్, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏఎస్‌లు పాల్గొన్నారు.



గ్రామీణ ప్రజలకు కలగానే ఆర్థిక ప్రగతి

● మట్టి రోడ్డుతో తీవ్ర ఇబ్బందులు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

గ్రామీణ ప్రజలు పట్టణ ప్రాంత ప్రజలతో పోటీపడి ఆర్థిక ప్రగతి సాధించినప్పుడే పట్టణ ప్రాంత ప్రజలతో విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు సమానంగా పొందుతారు.గ్రామీణ వికాసానికి వెన్నుముక అయినా వ్యవసాయ ఉత్పత్తులను క్రయవిక్రయాలు జరిపేందుకు, జిల్లా,నియోజకవర్గ,మండల కేంద్రాలలో అనేక పరిశ్రమలు, ట్రేడింగ్ సంస్థలు, విద్యాలయాలు, పాఠశాలలు గ్రామీణ ప్రజలకు ఉపాధిని, విద్యను అందిస్తున్నాయి. గ్రామీణ ఆర్థిక ప్రగతి సాధించాలంటే మౌలిక వసతుల్లో రహదారుల అనుసంధానం, బస్సు సౌకర్యం అతి ముఖ్యమైనవి. బస్సు సౌకర్యం, రహదారుల అనుసంధానం జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రంలతో ఉండాలి. అలాంటి మౌలిక వసతులకు యోగ్యత కలిగి, ప్రజల నుంచి డిమాండ్ ఉన్న వాటిని ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలి.

బీటీ రోడ్డుతో జిల్లా కేంద్రానికి తగ్గనున్న దూరం

మల్లాపురం నుండి దాతర్ పల్లి బీటీ రోడ్డు మల్లాపురం నుండి అనేక మంది ప్రజలు పనుల కోసం, విద్య కోసం జిల్లా కేంద్రానికి నిత్యం వెళ్తుంటారు.తారురోడ్డు గుండా వెళ్లాలంటే యాదగిరిగుట్ట మండల కేంద్రం గుండా వెళ్తే దాదాపు 20 కిలోమీటర్లు వస్తుంది.పెట్రోల్ రేటు పెరగడంతో జిల్లాకేంద్రానికి వెళ్లాలంటే భారంగా మారుతుంది. మల్లాపురం నుండి దాతరపల్లికి 4.3 కిలోమీటర్ల మట్టి రోడ్డును తార్ రోడ్డుగా, బస్వాపూర్ గుండా కేవలం 14 కిలోమీటర్లలో జిల్లా కేంద్రం చేరవచ్చు.

దేవనాయకులు మర్రి దేవాలయం అభివృద్ధి

దాతరపల్లి మల్లాపురం మట్టి రోడ్డుమార్గంలోనే దేవనాయకులు మర్రి దేవాలయం ఉంది. బీటి రోడ్డు నిర్మిస్తే దేవ నాయకుల మర్రి దేవాలయం మరింత అభివృద్ధి చెంది భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు తీర్చుకుంటారు.గుడి దగ్గర భక్తుల అవసరాలరీత్యా స్థానిక వ్యాపారం మెరుగుపడుతుంది.

మహిళా సాధికారత సాధ్యం

కర్రె విజయ వీరయ్య, మల్లాపురం, యాదగిరిగుట్ట మండలం

పల్లెలగుండా బీటీ రోడ్డు బస్సులు నడుపుతే మహిళ సాధికారికత సాధ్యం అవుతుంది. మల్లాపురం, రాళ్ల జనగాం,



జంగంపల్లి వయా దాతరపల్లి, బస్వాపురం మీదుగా జిల్లాకేంద్రానికి బస్సులు నడపాలి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఫ్రీ బస్సు పల్లె మహిళలకు లాభం చేకూరుతుంది. జిల్లా కేంద్రంలో మహిళా ఉద్యోగులు, వివిధ పరిశ్రమలలో, ట్రేడింగ్‌సంస్థలలో పనిచేసే మహిళా కార్మికులు, విద్యార్థునులకు విద్యా ఉపాధి అవకాశాలు పెరిగి, లాభం చేకూర్చి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో భాగస్వామ్యం లభిస్తుంది, మహిళా సాధికారికత సాధ్యమవుతుంది. అధికారులు మట్టిరోడ్డును బీటీ రోడ్డుగా మార్చి, బస్సులు నడపాలి.

దూరం తగ్గి, ఖర్చు సమయం ఆదా

శిఖ అరవింద్ గౌడ్, మల్లాపురం, యాదగిరిగుట్ట మండలం



బీటీ రోడ్డు నిర్మిస్తే మల్లాపురం నుండి జిల్లాకేంద్రానికి వెళ్లడానికి ప్రయాణికులకు దూరం తగ్గి ఖర్చు, సమయం ఆదా అవుతాయి.వ్యవసాయ బావలకు వెళ్లే రైతులతో పాటు, ఉద్యోగస్తులు, వివిధ పరిశ్రమలు ట్రేడింగ్ సంస్థలలో పనిచేసే కార్మికులు, విద్యార్థులకు లాభం చేకూరుతుంది. అధికారులు వెంటనే స్పందించి బీటీరోడ్డును ఏర్పాటు చేయాలి.

రోడ్డుకు నిధులు మంజూరు చేయాలి

బత్తిని రాజుగౌడ్, దాతర్‌పల్లి, యాదగిరిగుట్ట మండలం



మట్టిరోడ్డుపై ప్రయాణం చేయాలంటే అనేక ఇబ్బందులు ఎదుర వుతున్నాయి. మల్లాపురం-దాతరపల్లి గ్రామాల మధ్య బీటీరోడ్డు నిర్మిస్తే జిల్లాకేంద్రానికి చేరుకోవడానికి మార్గం సుగమం అవుతుంది. దూరం తగ్గడంతో ఇంటికి త్వరగా చేరుకొని విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెడతారు. యువకులు జిల్లాకేంద్రం వెళ్లి ఉద్యోగాలు చేయడానికి ఆసక్తి చూపుతారు. ఉన్నతాధికారులు స్పందించి రోడ్డుకు నిధులు మంజూరు చేయాలి.

రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరగాలి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతె



రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరగాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు ఎంతో కాలంగా ఆశపడుతున్నారని ప్రభుత్వం వెంటనే వేగవంతం చేసి ఇల్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేసే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు సరిపోవని ఆ సంఖ్యను 10,000 ఇండ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. నిర్మించిన ఇండ్లకు నేటికీ బిల్లులు రాలేదని ప్రభుత్వం వెంటనే వాటిని కూడా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలము లేని పేదలకు స్థలం కొనిచ్చి ఇంటి నిర్మాణము చేపట్టాలని కోరారు. 10 సంవత్సరాల నుండి రేషన్ కార్డు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కార్డులు మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి ముల్కూర్ గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు కే సత్యనారాయణ, కాంపాటి శ్రీనివాస్, చర్లపల్లి మల్లయ్య, సోమగాని మల్లయ్య, బానోతు లచ్చిరాం, దోసపాటి శ్రీనివాస్, జంపాల స్వరాజ్యం పాల్గొన్నారు.

సన్నిధానంలో అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-కోదాదరూరల్

పట్టణంలోని హుజూర్నగర్ రోడ్‌లోని సన్నిధానంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన కాసవరపు శ్రీనివాస్ ఉమా దంపతులు అన్నదాతగా వ్యవహరిస్తూ అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

నవతెలంగాణ-మునగాల

మండల పరధిలోని గణపవరం తిమ్మారెడ్డి గూడెం కొక్కిరేణి మరియు బరాఖత్ గూడెం గ్రామాలలో నిర్వహించే ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మంగళవారం తహసీల్దారు వలిగొండ ఆంజనేయులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో ఇప్పటి వరకు కేవలం 46శా తం మాత్రమే సర్వే పూర్తి అయిం దని చెప్పారు. ఇంకా 54 శాతం సర్వే పూర్తి కావల్సి ఉన్నందున అందరూ విచారణ అధికారులు త్వరి తగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీ వో రమేష్ దీన్ దయాల్, పంచా యితీ సెక్రటరీలు శ్వేత, వీరారెడ్డి, జావేద్, పవన్ పాల్గొన్నారు.



బస్ డిపో నిర్మాణంపై మున్సిపల్ చైర్మెన్‌కు మెమోరాండం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి బస్‌డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ మరియు కమిషనర్, ప్రజాప్రతినిధులకు తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేయాలను కోరుతూ వారికి మెమోరాండం అందజేశారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం చేయాలని ప్రజా ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆ కాపీని సంబంధిత పై అధికారులకు పంపాలని బస్ డిపో సాధన కమిటీ కడం లింగయ్య వారిని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ఎల్సోజు నరేష్, బత్తుల శీను, సరిత, శ్రీలత, రేణుక, ఎస్ కే పాషా, వేల్పుల లింగయ్య, పులిమామిడి భిక్షం, నీరుమాల యాకయ్య, కొండ సోమయ్య, వంగూరి మల్లేశు, నందపురం మాజీ సర్పంచి యాకూబాయ్ తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి బృందావన్ కాలనీ సభ్యుల సహాయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వల్లాల యాదగిరి కుటుంబానికి బృందావనంకాలనీకి చెందిన కమిటీ సభ్యులందరూ మంగళవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.రూ.23వేలను, 50 కిలోల బియ్యం ఒదజేశారు. కమిటీ సభ్యులు చేసిన సహకారం మర్చిపోలేనిదని యాదగిరి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

గీత పనివారలకు కొత్త పెన్షన్ మంజూరు చేయాలి

నవతెలంగాణ-రామన్నపేట

50 ఏండ్లు నిండిన ప్రతి గీతపనివారలకు కొత్త ఫించన్‌ను వెంటనే మంజూరు చేయాలని గీతపనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలో ఆ సంఘం మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీతపనివారలు తాటిచెట్లు ఎక్కుతూ జీవనోపాధి పొందుతున్నారని, దానితో వారి శరీరం, ఎముకలు ధృడత్వాన్ని కోల్పోయి 50 ఏండ్ల లోపే ఎటూ చేతగాని స్థితికి వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మండలఅధ్యక్షులు గంగాపురం వెంకటయ్య, గీతపనివారల సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, కొమ్మాయిగూడెం గౌడసంఘం అధ్యక్షులు ఎర్ర వెంకటేశం, గీతపనివారల నాయకులు భూపతి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపాలిటీపరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన మొగుళ్ల నర్సిరెడ్డి మృతి చెందగా మంగళవారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఈసీ మెంబర్ డాక్టర్ కోక భిక్షం నర్సిరెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి రూ.5000 ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాసగాని నరసింహ మొగుల్ల తిరుపతిరెడ్డి, మొగుళ్ల చిన్ననర్సిరెడ్డి, మలిపెద్ది ఆదిరెడ్డి, ఆరూరువెంకటరెడ్డి, మొగుళ్ల రాజిరెడ్డి, ముదిరాజ్ సంఘం గ్రామశాఖ అధ్యక్షులు అంబటి భిక్షం, చింతల కృష్ణారెడ్డి, ఎం.రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎడమ బాలకృష్ణను కలిసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభర అనిల్‌కుమాం రెడ్డి తన రాజకీయ మిత్రుడైన యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎడమ బాలకృష్ణను కలిసి వారి ఆరోగ్యం పరిస్థితి మరి వారి కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరించారు. మంగళవారం పట్టణంలోని ఆర్బీనగర్‌లో ఎడమ బాలకృష్ణ ఇంటికి వెళ్లారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అలుపెరుగని పోరాటం కలిసి చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మీరు ఇలా అనారోగ్యం ఉండడం చాలా బాధాకరమని, తొందరగా ఆరోగ్యం కోలుకోవాలని,అన్నివిధాలా అండగా ఉంటానన్నారు.

ఆస్తి కాజేసేందుకు కుట్ర పన్నుతున్నారని నిరసన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో మంగళవారం ఆదర్శనగర్ మూడవ వీధికి చెందిన, కాసర్ల చంద్రయ్య ఇంటి వద్ద,అతని భార్య కల్పనలకి చెందిన ఆస్తిని, బావ కాసర్ల రాజు,తోటి కోడలు మహాలక్ష్మి తమకు దక్కకుండా చేస్తున్నారని, అందులో భాగంగానే తనను ఇంటి నుండి గెంటివేశారని ఆరోపిస్తూ ఇంటి ముందు బైఠాయించి నిరసన తెలియజేశారు. భువనగిరి మండలం రాళ్ల జనగాం చెందిన మహాలక్ష్మికి చంద్రయ్యలకు 18 నెలల కింద వివాహమైంది.అన్న రాజు భార్య మహాలక్ష్మి తన భర్తతో కాపురం చేయకుండా ఇంటి నుండి గెంటివేశారని,తనను ఇంటి నుండి పంపిస్తే ఆస్తి మొత్తం రాజు మహాలక్ష్మి ఆక్రమించుకునేందుకే తన భర్తతో కాపురం చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపిస్తూ ధర్నా చేస్తున్నట్లు బాధితురాలు తెలిపారు.ఏ ఒక్కనాడు భర్తతో కాపురం చేయకుండా అడ్డు తగిలారని, తన బంధువులతో కలిసి ఇంటి ముందు ధర్నా చేయడానికి వస్తే ముందుగానే తెలుసుకున్న రాజు, మహాలక్ష్మి ఇంటి నుండి పారిపోయారని స్థానిక పోలీసులు కలగజేసుకొని తనకు న్యాయం చేయాలని బాధితురాలు కోరారు.

రుణమాఫీపై వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రుణమాఫీ, రైతు బీమా, పీఎం కిసాన్, విత్తనాలు,ఎరువులు, పురుగుల మందు పై జిల్లా వ్యవసాయ అధికారులతో కలెక్టర్ హనుమంతరావు మంగళవారం మినీ మీటింగ్‌హాలులో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే యాసంగి పంట కోసం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళికలను రూపొందించాలని కోరారు.రైతులకు ఎరువులను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రైతులకు ఎరువుల కోసం ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.అర్హులైన రైతులకు రుణమాఫీ వర్తించేలా చూడాలన్నారు. చనిపోయిన రైతు కుటుంబాల వారికీ రైతు బీమా డబ్బులు తొందరగా అందేలా చూడాలన్నారు. పీఎం కిసాన్ క్రింద రైతులకు వచ్చే డబ్బులను ఆటంకం లేకుండా ఈ కేవైసీ, ఆధార్ సీడింగ్ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, ఏడిఓ నీలిమ, ఎంఏఓఎస్‌లు, ఏడీఓఎస్ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

టాస్క్ సేవలను సద్వినియోగ పరుచుకోవాలి

● టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో డిగ్రీ , పీజీ కళాశాలల ప్రిన్సిపాల్ లకు తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ టాస్క్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టాస్క్ సీఈవో శ్రీకాంత్ స్నేహ హాజరై సంస్థ కార్యకలాపాలు , సాధించిన విజయాలను వివరించారు. విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను చేజిక్కించుకునే ధైర్యాన్ని స్థైర్యాన్ని విద్యార్థులకు అందించవచ్చునన్నారు. విద్యార్థుల ఆవిష్కరణల ద్వారా తెలంగాణ రాష్ట్రానికి స్కోచ్ అవార్డు సైతం దక్కిన విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ మేనేజర్ ప్రదీప్ రెడ్డి, క్లస్టర్ మేనేజర్ సుధీర్, ఆడిట్ సెల్ డైరెక్టర్ వై ప్రశాంతి, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.



గాంధీజీ పాఠశాలలో సెమీక్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రంలోని గాంధీజీ పాఠశాలలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, డాక్టర్ కోడి శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. భారతదేశం సర్వమత సమ్మేళనం అని, ఇక్కడ అన్ని మతాల ప్రజలు కులమతాలకు అతీతంగా ఐకమత్యంతో కలిసి మెలిసి ఉంటారని, అందుకనే ప్రపంచ దేశాలన్నీ భారతదేశాన్ని భారతీయులను గౌరవిస్తారని అన్నారు. ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతాన్ని విద్యార్థులకు వివరించారు. దేవుని స్మరిస్తూ, ప్రేమను పంచడం ద్వారా శాంతి, సోదర భావం పెంపొందుతుందన్నారు. ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గాన్ని మానవాళి అనుసరించాలని, ఇతరుల పట్ల ప్రేమ, దయ, కరుణ, దానగుణం, సామరస్య విలువలు కలిగి ఉండాలన్నారు. క్రిస్మస్ తాత వేషధారణలో వున్న విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు. క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదరులంతా సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ వెంకటేశ్వర్లు, చిల్కూరి రామేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జానపద కళాకారులు చిన్నపాక సంజయ్ కుమార్ సత్కారం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపాక సంజయ్‌కుమార్‌కు హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ఆత్మీయ సత్కారంతోపాటు నగదు పురస్కారం దక్కింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా, సాంస్కృతిక శాఖ, యువ కళావాహిని, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో సారిపల్లి కొండలరావు సౌజన్యలతో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఆత్మీయ సత్కార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో సభ ప్రారం భకులు డాక్టర్ కె.వి.రమణా చారి, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ అలేఖ్య, పుంజాల సంగీత నాటక అకాడమీ చైర్మెన్, డాక్టర్ వెన్నెల సాంస్కృతిక సారథి చైర్మెన్ దైవజ్ఞ శర్మ, వంగ శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం అధ్యక్షులు సుంచు లింగన్న, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి లంక లక్ష్మీనారాయణ, యువ కళావాహిని అధ్యక్షులు విజయశ్రీ, రాష్ట్ర జానపద కళాకారుల సంఘం మహిళ అధ్యక్షురాలు కవిత, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం మహిళా ప్రధాన కార్యదర్శిలతో పాటు రాష్ట్ర కార్యదర్శులు 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.



జన్మదిన వేడుకల్లో... దైద రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్

తాటికల్ రోడ్డు ఎస్సీ కాలనీ యూత్ కాంగ్రెస్ నాయకులు వంటేపాక నక్షత్ కుమారుడి మొదటి జన్మదిన వేడుకలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో నాయకులు మామిడికాయల నాగయ్య, వంటేపాక యాదగిరి, పందిరి సతీష్, చనగోని రాజశేఖర్, వంటేపాక సతీష్ ,చెరుపల్లి సైదులు, నల్గొండ మహేష్, దైద సురేష్, వంటేపాక జానీ, చనగోని నాగరాజు, నకిరేకంటి మధు, బట్టు చరణ్, సాయి, వినయ్, అర్జున్, శేఖర్, మురళి, నవీన్ పాల్గొన్నారు.

డాక్టర్ పట్ట అందుకున్న జువేరియా ఫాతిమా

● అభినందించిన భువనగిరి పట్టణ ప్రముఖులు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి పట్టణానికి చెందిన జువేరియాఫాతిమా అనే విద్యార్థిని ఐదేండ్లపాటు వైద్య విద్యను అభ్యసించి,తాను చదివిన చదువులో అత్యంత ప్రతిభ కనబరిచి డాక్టర్ పట్టాను అందుకుంది.ఈ మేరకు మంగళవారం వైద్య విద్యార్థిని జువేరియా ఫాతిమా తాను వైద్య విద్యనభ్యసించిన సిద్దిపేటలోని ప్రముఖ హంస వైద్య కళాశాల డైరెక్టర్ చేతుల,మీదుగా డాక్టరేట్ పట్టాను స్వీకరించారు.సామాన్య మధ్య తరగతికి చెందిన జువెరియా ఫాతిమా ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు భువనగిరి పట్టణంలోనే పూర్తి చేసింది.అనంతరం సొంతంగా కష్టపడి చదివి నీట్ పరీక్షలో ప్రతిభ కనబరచడంతో సిద్దిపేటలోని ప్రముఖ హంస వైద్య కళాశాలలో బీహెచ్ఎంఎస్ కోర్సులో చేరింది.5 సంవత్సరాల వైద్య విద్య పూర్తయిన అనంతరం ఏడాది పాటు హైదరాబాద్‌లోని పలు ప్రభుత్వప్రయివేట్ ఆసుపత్రుల్లో ఇంటెన్షిప్ పూర్తి చేసుకొని కళాశాల డైరెక్టర్‌తో పాటు ప్రముఖుల చేతుల మీదుగా డాక్టర్ పట్టాను అందుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ జువేరియా ఫాతిమా మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రుల్లో నిరుపేద రోగులు ఖరీదైన వైద్యం చేయించుకోలేక పోతున్నారనే విషయాన్ని గమనించి దృఢ నిశ్చయంతో ఇంటర్ పూర్తయిన వెంటనే ఆలోచించి నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలందించాలన లక్ష్యంతో డాక్టర్ వృత్తిని ఎంచుకున్నట్లు తెలిపారు.త్వరలో భువనగిరి పట్టణంలో నూతన ఆస్పత్రిని ప్రారంభించి నిరుపేద రోగులకు వైద్య సేవలందిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ పబ్లిక్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు,అహ్మద్ జమాల్ షరీఫ్,ఫారోఖి మైనారిటీ జర్నలిస్టు ఫోరం యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఎండి ఇంతియాజ్, అహ్మద్,మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇస్తియాక్,అహ్మద్,సీనియర్ జర్నలిస్టు మహమ్మద్ రఫీలతో పాటు పలువురు పట్టణ ప్రముఖులు,డాక్టర్ పట్టా అందుకున్న జువేరియా ఫాతిమాను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



హామీలను వెంటనే అమలు చేయాలి



నవతెలంగాణ-మునుగోడు

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుబండ శ్రీశైలం అన్నారు. మంగళవారం మునుగోడు మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం వరికుప్పల ముత్యాలు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంఎన్నికల ముందురైతు రుణమాఫీ,రైతు భరోసా,పూర్తిగా రైతు ఖాతాలోజమ చేయాలని,పెండింగ్ లో ఉన్నరుణమాఫీ,రైతు భరోసా సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వ్యవసాయ పెట్టుబడులకు రెండు పంటలకు రైతు భరోసా, రైతులందరికీరైతు ఖాతాలలో జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మునుగోడు మండల కార్యదర్శిసాగర్ల మల్లేష్, మండల కమిటీ సభ్యులు యాసరాణి శ్రీను,వరికుప్పల ముత్యాలు, వేముల లింగస్వామి, కట్ట లింగస్వామి, శివర్ల వీరమల్లు, వడ్లమూడి హనుమయ్య, కొంక రాజయ్య, పగడాల కాంతయ్య, పగిళ్ల మధు, పగిళ్ల యాదయ్య, సిహెచ్ భిక్షం పాల్గొన్నారు.

ఆశాలకు వేతనం రూ.18 వేలు ఇవ్వాలి

● 25న పట్టణంలో బస్సు యాత్ర సభ

నవతెలంగాణ-క్లాక్‌టవర్

ఆశా వర్కర్లకు రూ.18 వేల ఫిక్స్‌డు వేతనం నిర్ణయించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం లైన్ వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మెడికల్ ఆఫీసర్‌కు బస్సుయాత్ర సమాచారాన్ని తెలియజేసి అనంతరం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 18వేల వేతనం ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఆశా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు. ఆశాల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరుతూ ఈనెల 15న ఆదిలాబాద్ లో ప్రారంభమైన ఆశా వర్కర్స్ బస్సుయాత్ర మంగళవారం రాత్రి నల్గొండకు చేరుకుంటుందన్నారు. బుధవారం ఉదయం 9 గంటలకు ప్రతీక్ రెడ్డి కాలేజీ నుండి డాక్టర్



బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ప్రదర్శన ప్రకాశం బజార్ మీదుగా పెదగడియారం వరకు నిర్వహించి పెద్ద గడియారం సెంటర్లో 10 గంటలకు సభ జరుగుతుందని తెలిపారు. ఈ సభకు ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ నాయకులు అవుట రవీందర్, ఆశా వర్కర్స్ యూనియన్ నల్గొండ పట్టణ నాయకులు చింత వజ్రమ్మ ,ఎడవెల్లి ప్రేమలత, సిహెచ్ వీరభద్రమ్మ ,బి రేణుక ,సౌజన్య, సువర్ణ, సంధ్య ,సరిత, అనిత జ్యోతి, శోభ ,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ల్యాప్‌ట్యాప్ పంపిణీ

నవతెలంగాన-చిట్యాల



మండల పరిధిలోని చిన్న కాపర్తి గ్రామంలో గల సౌమ్య విద్యా మందిర్ హై స్కూల్ లో సుంకెనపల్లి గ్రామానికి చెందిన యాకారి భావన సిఏటి లో కాశీపూర్ ఉత్తరాఖండ్ లో ఆమెకు ఎంబీఏ సీటు సాధించింది. ఆమెకు విద్య కోసము ఉపయోగపడే ల్యాబ్ ట్యాబ్ పాఠశాల కరస్పాండెంట్ మంగళవారం విద్యార్థినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్, నరేష్, యాదయ్య, యాదగిరి, కుమార్, శంకర్, రమేష్, జావేద్, శేఖర్, మమత, కవిత పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో గజ్జెల రామకృష్ణకు సత్కారం

నవతెలంగాణ-భూధాన్ పోచంపల్లి



రవీంద్రభారతిలో జరిగిన గజ్జెలరామకృష్ణకు సత్కారం లభించింది. మంగళవారం. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో విశ్వ భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ నిర్వహించిన ఆవునుల భానుప్రకాష్ రచించిన కష్కి(కష్ పి) పుస్తకావిష్కరణ కార్యక్రమంలో భూదాన్‌పోచంపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని మార్కండేయనగర్‌కు చెందిన గజ్జెల రామకృష్ణ చేనేత వృత్తిలో కొనసాగుతూ సాహితీ సృజన చేస్తున్నందుకుగాను ఈ సత్కారం లభించింది.

శంకరయ్యకు నివాళులు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మండల పరిధిలోని దంతూరు గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారుడు, కాంగ్రెస్ నేత, మాజీ ఉప సర్పంచ్ జమ్ము శంకరయ్య మృతిచెందినందున, ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ సామమోహన్‌రెడ్డి, పార్టీ మండల శాఖ ఉపాధ్యక్షుడు శ్రీశైలం, కార్యదర్శి ఈదయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు జి.రవీందర్, మాజీ సర్పంచ్‌కుమార్ సందర్శించి, మృతదేహంపై పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించారు.సామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని ఈటూరు, ఫణిగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మంగళవారం ఎంపీడీవో కే మారయ్య పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డి సతీష్ యాదవ్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, టి సురేష్, రామ్ నరేష్ తదితరులు ఉన్నారు.

వినియోగదారుల్లో చైతన్యం పెరగాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



వినియోగదారులు ఎక్కడ నష్టపోకుండా నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేయాలని, నకిలీ వస్తువుల మోసాల నుండి బయట పడాలంటే వినియోగదారులలో చైతన్యఅవసరమని కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు.పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా పౌరసరఫరాల అధికారి అధ్యక్షత వహించగా కలెక్టర్, అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. వినియోగదారుల రక్షణ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.నాణ్యమైన వస్తువు సేవలను పొందడం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని అన్నారు. మారుమూల గ్రామాల్లో ఉండే రైతులకు నాణ్యమైన విత్తనాలు అందే విధంగా వినియోగదారుల హక్కుల సంఘాలు వారికి అండగా నిలబడి సేవలందించాలని కోరారు. విద్యావంతులకే కాక సామాన్యులకు కూడా సరైన న్యాయం జరిగినప్పుడే వినియోగదారుల దినోత్సవానికి సార్ధకత అని తెలిపారు. రైతులను చైతన్య పరిచే విధంగా పాటల రూపంలో వినియోగదారులకు చైతన్య పరచాలని వినియోగదారుల సేవా సంఘాలను కోరారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ మనిషి పుట్టుక నుండి మరణం దాకా అడుగడుగునా వినియోగదారుడే'అని తెలుపుతూ మారుతున్న సమాజంలో అన్ని రంగాలలో డిజిటల్ సేవలు ఆన్లైన్ సేవలు అందుతున్నట్లే వాటికి సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం కూడా ఆన్లైన్లో వర్చువల్ విధానంలో జరపడం వలన వినియోగ దారులకు సమయం, డబ్బు ఆదా అవుతాయని తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ మహిళల ద్వారా డిజిటల్ విద్యతో సమాంతరంగా వినియోగదారుల విద్యావిజ్ఞానం ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, బాలేశ్వర్, జిల్లా పౌర సరఫరాల అధికారి వనజాత, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారి జగదీష్‌కుమార్, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ అశ్విని కుమార్, జిల్లా తూనికల కొలతల అధికారి వెంకటేశ్వర్లు, ఏఎస్ఓ రోజారాణి, వినియోగదారుల స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కోదాడలో వరుస దొంగతనాలు

- గ్యాస్ బండలను సైతం వదలని దుండగులు
- బస్టాండ్‌లో రూ.40 వేలు దొంగతనం
- భయబ్రాంతులకు గురవుతున్న పట్టణవాసులు



నవతెలంగాణ-కోదాదరూరల్

పట్టణంలో దొంగతనాలు జోరుగా జరుగుతున్నాయి. రాత్రి అయ్యిందంటే బిక్కుబిక్కుమంటూ గడపాల్సిందే. పట్టణంలో ఇటీవల శ్రీనివాస్ నగర్, గోపిరెడ్డి నగర్, రెడ్ చిల్లి ఏరియాలలో దొంగలు పడి అందిన కాడికి దోచుకుని వెళ్తున్నారు. ఇటీవల దొంగలు రూట్ మార్చి గ్యాస్ బండలను సైతం వదలకుండా దొంగతనం చేస్తున్నారు. మంగళవారం పట్టణానికి చెందిన శివదాసు రాము అనే వ్యక్తి రూ.40 వేలు తీసుకుని తన కుమారుడు తరుణ్ తేజ్‌కి లాప్టాప్ కొనిద్దామని ఖమ్మం వెళ్లడానికి బస్టాండ్‌లోకి తన కుమారుడితో వచ్చాడు. ఇంతలో ఓ ఆగంతకుడు రూ.40 వేల రూపాయలు దొంగలించాడు. దీంతో పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. అదేవిధంగా శ్రీనివాస్ నగర్‌లో ఓ పెళ్లి ఇంట సీసీ కెమెరాలు తొలగించి మరి దొంగతనం చేశారు. పది పట్టు చీరలు మూడు తులాల బంగారు నగలు నగదు పోయినట్లు బాధితులకు తెలిపారు. ఇటీవల గోపిరెడ్డి నగర్‌లో వరుస దొంగతనాలతో కాలనీవాసులు భయబ్రాంతులకు గురవుతున్నారు. ఓ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో గుర్తుతెలయని వ్యక్తులు జొరబడి గ్యాస్ బండ ఎత్తుకొని వెళ్ళారని తెలిపారు. దీంతో పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేశారు. పట్టణ పరిధిలో మత్తుకు బానిసలు అయిన కొంతమంది యువత ఇండ్లలోకి చొరబడి ఏది కనబడితే అది తీసుకొని వెళుతున్నట్లు ఆయా కాలనీవాసులు తెలుపుతున్నారు. గతంలో ఇంత దారుణంగా దొంగతనాలు జరగలేదని, ప్రస్తుతం అనేక దొంగతనాలు ఎందుకు జరుగుతున్నాయో అర్థం కావడంలేదని తెలుపుతున్నారు. పట్టణంలో పోలీస్ స్టేషన్లు ఏ విధంగా పెరుగుతున్నాయో అదేవిధంగా దొంగతనాలు కూడా అడ్డు అదుపులేకుండా దొంగతనాలు చేస్తూ పోలీసులకు సవాల్ విసురుతున్నారు. సిసి కెమెరాలు పెట్టుకోవాలని పోలీస్ అధికారులు ఉచిత సలహాలు ఇస్తున్నారు అని తెలుపుతున్నారు. ఆ దొంగలు సీసీ కెమెరాలలో కనిపించినా పట్టించుకోలేని పరిస్థితి దాపురించింది అని బాధితులు తెలుపుతున్నారు. అధికారులు స్పందించి రాత్రిపూట అన్ని ఏరియాలలో గస్తీ ఏర్పాటు చేయాలని దొంగల భారీ నుండి కాపాడాలి అని పట్టణవాసులు కోరుతున్నారు.

రాత్రిపూట గస్తీ పెంచాం : టౌన్ సీఐ రాము

టౌన్‌లో దొంగతనాలు జరగకుండా గస్తీ పెంచాము. బాధితులు ఫిర్యాదు ఇచ్చిన వెంబడి కేసు నమోదు చేసి విచారణ చేపట్టాము. అనుమానితులు కనిపిస్తే టౌన్ పోలీస్ స్టేషన్ సంప్రదించాలి అని తెలిపారు. బస్టాండ్‌లో సిసి కెమెరాలు ఉన్నాయికానీ వాటిని సదరు వ్యక్తులు మెయింటెన్ చేయలేకపోతున్నారు. పట్టణంలో దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం.

జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించేందుకు నిరంతరం కృషి

- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి
- ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టులు

నవతెలంగాణ -క్లాక్‌టవర్



జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించడమే ధ్యేయంగా తన వంతుగా నిరంతర కృషి చేస్తానని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పులిమామిడి మహేందర్‌రెడ్డి గాదె రమేష్ ఆధ్వర్యంలో కార్యవర్గం తో కలిసిమంగళవారం గుత్తా సుఖేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల ఇంటి స్థలాల కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు సమాజ హితం కోసం పనిచేసే జర్నలిస్టులకు ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పులిమామిడి మహేందర్ రెడ్డి ,గాదె రమేష్ మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యలను సావధానంగా విని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలతో పాటు ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం సహకారం అందించాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు సల్వాది జానయ్య, దండంపల్లి రవికుమార్, ఉబ్బని సైదులు, జిన్నే శ్రీనివాస్ రెడ్డి, పోగుల రమేష్, పెద్దగొని మధు, ముచ్చర్ల విజయ్, ముచ్చర్ల శ్రీనివాస్, రవిశంకర్, అల్లి మల్లికార్జున్, నరేందర్, నీలకంఠం మధు, చంద్రశేఖర్, నవీన్, కారింగ్ వెంకన్న గౌడ్, మంచాల బాలరాజు, జిల్లా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం

సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా

నవతెలంగాణ-చౌటుప్పల్



ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుదని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా అన్నారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఈ నెల 29న భువనగిరికి వస్తున్న ఆశా వర్కర్ల బస్సుజాత గోడ పత్రికలను ఆ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆశా వర్కర్లకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిందన్నారు. 2025 ఫిబ్రవరి 25న జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఆశాలకు రూ.18వేల వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్‌చేశారు. ఈ నెల 29న బస్సుజాత భువనగిరికి వస్తున్న సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండలం నుండి ఆశావర్కర్లు పెద్ద ఎత్తున భువనగిరికి కదిలివచ్చి, బస్సుజాతను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, నాయకులు కలకుంట్ల శివకుమార్, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, నెల్లికంటి నర్సింహా, బోదాసు నరేశ్, రమేశ్ పాల్గొన్నారు.

విద్య వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి



నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎం

ఈనెల 28, 29, 30 తేదీలలో నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముక్కర్ల యాదయ్య మోతుకు సైదులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని పిఎస్ గార్డెన్ లో విద్య వైజ్ఞానిక మహాసభల ప్రచార గోడపత్రికలను వారు ఆవిష్కరించి మాట్లాడారు.మహాసభలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రోడ్డు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యాయఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరవుతారని తెలియజేశారు.భారత ఆర్థిక వ్యవస్థలో మధ్యతరగతి ప్రజలకు ఏం జరుగుతుందనే అంశంపై ప్రొఫెసర్ కె. నాగేశ్వర్,విద్యలో రాజ్యాంగ విలువలు అనే అంశంపై ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు డాక్టర్ కే శ్రీనివాస్, జాతీయవిద్యా విధానం- ప్రభుత్వ విద్య పై ప్రభావంఅనే అంశంపై ఎస్ఎఫ్ఐ జేఎన్‌యూ జాయింట్ సెక్రెటరీ కుమారి అయిషీ గోష్ ప్రసంగం ఉంటుందని తెలిపారు. మూడు రోజులు నిర్వహించే మహాసభలలో సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు రెడ్డిస్వామి,కొనతం శ్రీనివాస్ ,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జూకంటి కరుణాకర్, జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ దొడ్డి రవి,ఎఫ్‌డబ్ల్యూఎఫ్ స్టేట్ కౌన్సిల్ సభ్యులు దర్శనం వెంకన్న, మండలఅధ్యక్షులు అరూరు ఎల్లయ్య ,మండల ప్రధాన కార్యదర్శి రవి, ఉపాధ్యక్షులు వెలిమినేటి సోమయ్య, కోశాధికారి గడ్డమీది శ్రీను ,సీనియర్ నాయకులు మిర్యాలదామోదర్,కట్టరమేష్, దడిపెల్లి వెంకన్న,చింతోజు శ్రవణ్‌కుమార్, సునీత, సునీత, అశోక్, అనిత, శ్యామల, కల్పన, సృజన తదితరులు పాల్గొన్నారు.



పెరుగుతున్న ధరల కనుగుణంగా వేతనాలను పెంచాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల అనుగుణంగా రైస్ మిల్లు డ్రైవర్ల వేతనాలు పెంచారని ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి అన్నారు. మంగళవారం స్థానిక పద్మశాలి భవన్ జరిగిన రైస్ మిల్లు హమాలికార్మికుల ఐఎన్‌టీయూసీ టీఆర్ఎస్ కెవి సీఐటీయూ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైస్ మిల్లు యాజమాన్యాలు ఆలస్యం చేయకుండా కార్మికుల వేతనాలు వెంచాలన్నారు. ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. సమావేశంలో ఐఎన్టీయూసీ నాయకులు బెల్లంకొండ గురువయ్య, ముక్కంటి శీలం శ్రీను, సలికంటి జానయ్య చిట్యాల అమర్నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ -నకిరేకల్



నకిరేకల్ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను మార్కండేయ స్వామి దేవాలయ కమ్యూనిటీ హాల్ లో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చెవుగోని రజిత శ్రీనివాస్, పిఎసిఎస్‌చైర్మెన్ నాగులవంచ వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి, జిల్లా అధ్యక్షులు పొట్టబత్తుల సత్యనారాయణ, కార్యదర్శి కర్నాటి యాదగిరి ఉపాధ్యక్షులు శరభయ్య, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మూడుదుడ్ల కృష్ణమూర్తి, కార్యదర్శి..బోనగిరి యాదగిరి, కోశాధికారి అలువాల నరేందర్, మాజీ అధ్యక్షులు యలగందుల కృష్ణమూర్తి, దుస్స సత్యనారాయణ, ప్రతినిధులు పెండం సదానందం, రావిరాల యాదగిరి, కైరం కొండ కిషన్ పాల్గొన్నారు.

శివాలయం నూతన దేవస్థాన పాలకమండలికి సన్మానం

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర ఆలయం నూతన పాలకమండలి చైర్మెన్ శ్రీ కొల్లూరి రాజు మరియు పాలకమండలి సభ్యులను యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎండి.అవేస్ చిస్తీ ఘనంగా సన్మానించారు. మంగళవారం ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ మాట్లాడుతూ నూతన పాలకమండలి ఆధ్వర్యంలో ఆలయం సర్వతోముఖాభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని ప్రభుత్వపరంగా ముఖ్యంగా భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి నుండి ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల చేయడంలో ఇతర కార్యక్రమాల అభివృద్ధికి కృషి చేస్తానని నూతన పాలకమండలి సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారికి సహాయ సహకారాలు అందిస్తానని అందరి సహాయ సహకారాలతో నూతన పాలకమండలి మంచి పేరు తెచ్చుకోవాలని ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు నరాల జంగయ్యయాదవ్, కాల్య స్వాతి, బచ్చు రాజేంద్రప్రసాద్, సోమ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.త

ఆనాథాశ్రమంలో దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల కేంద్రంలో ఆనాథ వృద్ధాశ్రమంలో మంగళవారం ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు మాజీ డీఈఓ గద్దపాటి సరోజిని దేవి, .నర్సింగ్ రావు పెండ్లి రోజు పురస్కారించుకొని సరోజిని దేవి చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో. హరికృష్ణ,మండల మైనార్టీ సీనియర్ నాయకుడు ఎండీ సర్వర్ అలీ , ఎస్‌కే .మాలిక్ బాబా, బొబ్బని లవకుమార్, లెనిన్ పాల్గొన్నారు.



జాతీయ అవార్డు గ్రహీత పుల్ల శిరోమణి క్రిస్టఫర్

నవతెలంగాణ-రాజపేట

మండలం కుర్రారం గ్రామానికి చెందిన పుల్ల శిరోమణి క్రిస్టఫర్ 2024 సంవత్సరంలో జాతీయ అవార్డును అందుకున్నారు.హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెస్ట్‌సోషల్ సర్వీసెస్ అండ్ లీడర్షిప్ జాతీ అవార్డు- 2024ను అందుకున్నారు.టీజేఎస్ నేత ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా రాజపేట బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయురాలు పుల్ల శిరోమణి క్రిస్టఫర్ అందుకున్నారు.ఈ సందర్భంగా శిరోమణి మాట్లాడుతూ అనేక మంది విద్యార్థులకు బోధనలో 42 ఏండ్ల పాటు విధి నిర్వహణ చేసినందుకు మండల స్థాయి, ఎస్సీ ఎస్టీ జిల్లా స్థాయి ఉపాధ్యాయుల అవార్డును, సత్కారం పొందినట్లు,అదేవిధంగా యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి విద్యాశాఖ ద్వారా ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం పొందినట్లు వివరించారు. విద్యార్థులకు విద్యాబోధనతో పాటు సమాజసేవ అనాథ పిల్లలకు దాదాపు 20 మంది పిల్లలకు ఉచిత వసతి భోజనము కుటుంబం ద్వారా అందించినట్లు చెప్పారు. తన భర్త పాకాల క్రిస్టఫర్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచిత బూట్ల పంపిణీ దాదాపు 18,000 మందికి అందజేసినట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీమంత్రి సముద్రాల వేణుగోపాలచారి, తెలంగాణ రాష్ట్ర ఫిలిం ఛాంబర్ చైర్మెన్ రామకృష్ణగౌడ్, ప్రముఖ దీక్షితులు దైవజ్ఞశర్మ, ఫౌండర్‌చైర్మెన్ వీఆర్ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లా ప్రజలకు కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏసుక్రీస్తు జన్మ దినాన్ని పురస్కరించుకుని జరుపుకొనే క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు పరమ పవిత్రమైనదని అన్నారు. క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. ప్రేమను పంచడం, మంచి మనసుతో సేవ చేయడం ఎలాగో క్రీస్తు బోధనలు తెలిపాయని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు పండుగను ఘనంగా జరుపుకోవాలని, జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ప్రజలకు ఏసుక్రీస్తు చల్లని దీవెనలు ఎల్లప్పుడూ మెండుగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

మండలంలోని చింతలపాలెంలో ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ స్టెఫీ, ఏఎన్ఎం ప్రమీల ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. ఈ వేడుకలో మాజీ యువజన నియోజక వర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ పాల్గొని ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి,ప్రభువైన యేసు క్రీస్తు గొప్ప దేవుడని కొనియాడారు. ఈ సందర్భంగా పేద మహిళలకు, ఆశా వర్కర్స్ కు డాక్టర్, ఏఎన్ఎం సొంత ఖర్చులతో చీరలు పంపిణీ చేశారు.అదేవిధంగా నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కొండల్ రెడ్డి, గణేష్ నాయక్, నాయకులు మల్లికార్జున్, ఆశా వర్కర్స్ విజయ, సంపూర్ణ, వెన్నెల, జయ,కాశీ, రాము, అంగన్ వాడీ టీచర్ జయమ్మ మహిళలు పాల్గొన్నారు.

పెద్దవూర : క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని నాగార్జునసాగర్ నియోజకవర్గ క్రైస్తవ సోదర, సోదరీమణులకు మంగళవారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవులంతా భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని కోరారు.

క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని నాగార్జునసాగర్ నియోజకవర్గ క్రైస్తవ సోదర, సోదరీమణులకు మంగళవారం హాలియా మార్కెట్ చైర్మెన్ తుమ్మల పల్లి చంద్ర శేఖర్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవ సోదర,సోదరీమణులలో శాంతి, సామరస్యం విరజిల్లాలని ఆకాంక్షించారు.

చండూరు : కరుణామయుడు ఏసుక్రీస్తు అని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. స్థానిక గాంధీజీ విద్యాసంస్థలలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శాంతా క్లాజ్ వేషధారణలో ఉన్న విద్యార్థులు కేక్ కట్ చేసి చాక్లెట్లను విద్యార్థులకు పంచారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతాన్ని విద్యార్థులకు వివరించారు. క్రిస్మస్ తాత వేషధారణలో వున్న విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

పేరు మార్పిడి

కల్లూరి సైదులు తండ్రి యాదయ్య ఇంటి నెం. 1-14, టీసీ కాలనీ, గ్రామం పల్లివాడ, మండలం రామన్నపేట, జిల్లా యాదాద్రి భువనగిరి, పిన్‌కోడ్ 508113. నా యొక్క పాత పేరు కల్లూరి సైదులు గా ఉన్న పేరును కొత్తగా కల్లూరి రాజు యాదవ్‌గా పేరు మార్చుకుంటున్నాను. దయతో అందరూ గమనించగలరని విజ్ఞప్తి.

ఇటు
కల్లూరి రాజు యాదవ్

NOTICE

IN THE COURT OF Asst. COMMISSIONER OF LABOOR - IV ACL-IV HYDERABAD
E.C. NO: 69 OF 2024

Between:
K. Vijayakumar ....Petitioner/s.
AND
Jinakala Madhu and another ...Respondent/s

To
R.1) Jinakala Madhu S/o Chandraiah Age: Major Occ: Lorry Owner & Bussiness R/o H.No. 1/112, Patur, Venkatadripalem (Vi), Miryalaguda (M) Nalgonda (Dt) (Crime Vehicle bearing TS -07- U4-3284).

...

Take notice that the above named Petitioner/s filed the above case for grant of compensation against you and the said case is posted to 08-01-2025 for your appearance.

Therefore, you are hereby informed to be present on 08-01-2025 at 10:30 A.M, in person or through Pleader before the above said court, failing which the matter will be decided against your absence.

(BY ORDER OF THE COURT)
R. BHUPAL REDDY,
PADAM SEENAIAH,
Advocate, Nalgonda.

Place: Nalgonda
Dt. 21.12.2024

ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా.! నా క్లయింట్ అయిన వలసాని సంధ్య భర్త నాగరాజు, వయస్సు: 35 సం..రాలు, వృత్తి : గృహిణి, ఇంటి నెంబర్. 4-255, IOC పెట్రోల్ బంక్ ఎదురుగా, త్రిపురారం గ్రామం, మరియు మండలం, నల్లగొండ జిల్లా గారి సూచనల మేరకు ఇచ్చు ప్రకటన ఏమనగా! నా క్లయింట్ అగు వలసాని సంధ్య భర్త నాగరాజు గారు బూరుగు లలిత భర్త యాదగిరి, వయస్సు: 54 సం..రాలు, వృత్తి: గృహిణి, ఇంటి నెంబర్. MIG II-173, హౌసింగ్ బోర్డు కాలనీ, మిర్యాలగూడ టౌన్ మరియు మండలం, నల్లగొండ జిల్లా గారి నుండి నల్లగొండ జిల్లా, మిర్యాలగూడ టౌన్ మరియు మండలం, బ్లాక్ నెంబర్.28, యందలి, మందులవారి కాలనీ ప్రాంతంలో యున్నట్టి ఖాళీ స్థలము యొక్క సర్వే నెంబర్. 708/రూ, 709/రూ, 710/ఆ3 లలో యున్నట్టి ప్లాట్ నెంబర్. 01, వీస్తీర్ణం 188 చదరపు గజములు అనగా 157.16 చదరపు మీటర్లు గల ఖాళీ స్థలమును డాక్యుమెంట్ నెంబర్. 1873/ 2013 మరియు లింకు డాక్యుమెంట్ నెంబర్లు 4761/2012 మరియు 5354/2011ల ద్వారా సంక్రమించినట్టి ఖాళీ స్థలమును కొనుగోలు చేయుటకు విక్రయ ఒప్పందం చేసుకొని కొంత నగదును బయానాగా చెల్లించియున్నారు.

కావున పైన తెలిపినట్టి ఖాళీ స్థలము యొక్క విక్రయమునకు సంబంధించి ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత ఒరిజినల్ దస్తావేజులతో ఈ రోజు నుండి ఏడు (7) రోజులలోగా ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు. గడువు దాటిన తరువాత పైన తెలిపినట్టి నా యొక్క క్లయింట్ సదరు ఖాళీ స్థలము వారి పేరున గాని, వారు కోరిన వారి పేరున గాని రిజిస్టర్ చేయించుకోగలరు. గడువు తదుపరి వచ్చిన ఆక్షేపణలు, అభ్యంతరములు చెల్లనేరవు.

ఇట్టి ఖాళీ స్థలము యొక్క హద్దులు:
తూర్పు: 30 అడుగుల వెడల్పు గల రోడ్డు,
పడమర: ప్లాట్ నెంబర్. 09 గల స్థలము,
ఉత్తరం: రేబెల్లి గోవిందు గారి వ్యవసాయ భూమి మరియు ఇతరుల స్థలము,
దక్షిణం: ప్లాట్ నెంబర్. 02 గల స్థలము.

CH. RAGHU RAMA RAO &
M. VAGYA NAIK,
Advocates,
Miryalaguda,
Nalgonda Dt.
Cell No. 94404 80362,
95735 39809

Place: Miryalaguda
Dt: 24-12-2024.